ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం వద్దు..

## రాజధాని పనులపై చంద్రబాబు సమీక్ష.. కీలక ఆదేశాలు

- నెలకు రూ.2 వేల కోట్ల విలువైన పనులు పూర్తి చేయాలని లక్ష్యం
- గత నెలలో రూ.1,345 కోట్ల పనులు జరిగాయని అధికారులు వెల్లడి
- ఔటర్ రింగ్ రోడ్డుపై దృష్టి సారించాలని అధికారులకు ఆదేశం
- ప్రస్తుతం 41 వేల మంది కార్మికులతో కొనసాగుతున్న పనులు..


# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com


## సుధాకర్ మృతదేహాన్ని చూసేందుకు వెళ్లకుండా అడ్డగింత.. పోలీసుల తీరుపై వేముల ఆగ్రహం

నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ పోలీస్ స్టేషన్‌లో ఆత్మహత్యకు యత్నించి ప్రాణాలు కోల్పోయిన టీ స్టాల్ నిర్వాహకున నివాసం వద్దే పోలీసులు నిలిపివేయడంతో భీమ్‌గల్ వెళ్లలేకపోయారు. ఈ సందర్భంగా పోలీసుల తీరుపై వేముల ప్రశాంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "చనిపోయిన వ్యక్తిని కడసారి చూసేందుకు కూడా వెళ్లనివ్వరా? కనీసం చివరి చూపు చూసి నివాళులర్పించే అవకాశం కూడా లేదా?" అని ప్రశ్నించారు. పోలాస సుధాకర్ .


తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 07 బుధవారం అక్టోబర్ 2026 సంపుటి : 17 సంచిక :334 పేజీలు 12 వెల : 5/-


# కేటీఆర్ పాస్‌పోర్టు జప్తు అంటూ తప్పుడు వార్త..

## ఈనాడుకు కేటీఆర్ లీగల్ నోటీసులు..!

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పాస్‌పోర్టును తాత్కాలికంగా జప్తు చేయాలని కోర్టు ఆదేశించినట్లు ఈనాడు దినపత్రికలో ప్రచురితమైన వార్తపై కేటీఆర్ లీగల్ నోటీస్ పంపించారు. సెప్టెంబర్ 29న ప్రచురితమైన ఆ వార్త వాస్తవాలకు విరుద్ధంగా, పాఠకులను తప్పుదోవ పట్టించే విధంగా ఉందని నోటీసులో పేర్కొన్నారు.కేటీఆర్ తరపు న్యాయవాది ఎన్. లలితారెడ్డి సెప్టెంబర్ 30న ఈనాడు ఎడిటర్, పబ్లిషర్, ప్రింటర్, రెసిడెంట్ ఎడిటర్, సంబంధిత రిపోర్టర్‌కు న్యాయ నోటీసు పంపించారు. వాస్తవానికి ఏసీబీ దర్యాప్తు అధికారి ప్రత్యేక కోర్టులో కేటీఆర్ పాస్‌పోర్టుకు సంబంధించి తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ మెమో మాత్రమే దాఖలు చేశారని, దానిని కోర్టు ఉత్తర్వుగా పేర్కొనడం సరికాదని.



# జ్ఞానేశ్, ఇట్స్ డన్, బ్రో రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ: చీఫ్ ఎన్నికల కమీషనర్ జ్ఞానేశ్ కుమార్ తన విధుల నుంచి తప్పుకోవాలని ఇవాళ విపక్షాలు ర్యాలీ నిర్వహించాయి. పార్లమెంట్ నుంచి నిర్వాచన్ భవన్ వరకు ర్యాలీ చేపట్టాయి. అయితే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఓ ప్లకార్డు పట్టుకుని ర్యాలీ తీశారు. జ్ఞానేశ్.. ఇట్స్ డన్.. బ్రో.. టైం టు రిజైన్ అంటూ రాసిన ప్లకార్డును ఆయన పట్టుకున్నారు. వోట్ చోర్.. గద్దీ చోడ్ అన్న ప్లకార్డును కూడా కాంగ్రెస్ నేతలు పట్టుకుని ర్యాఈ తీశారు. మార్చింగ్ చేసిన కాంగ్రెస్ నేతలు ఆకాశవాణి భవన్‌కు చేరుకున్నారు. విపక్ష నేత రాహుల్ గాంధీ, అభిషేక్ బెనర్జీలు ఓ దశలో పోలీసు బ్యారికేడ్లను ఎక్కారు. ఓ బ్యారికేడ్‌పై నిలబడి రాహుల్ గాంధీ జాతీయ జెండాను ఊపారు. ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఇండియా కూటమి నేతలు అఖిలేశ్ యాదవ్, డెరిక్ ఒబ్రెయిన్, అభిషేక్ బెనర్జీలను పోలీసులు అరెస్టు చేశారు. ఈసీ ఆఫీసు వద్ద కూటమి నేతలు కొందరు ధర్నాకు దిగారు.

# 27 లక్షల మందికి ఏకకాలంలో అల్పాహారం.. ప్రపంచంలో ఎక్కడా లేదు

### తెలంగాణలోనే తొలిసారి.. విద్యార్థుల పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి

### బీఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదు.. మళ్లీ వచ్చేది ఎందుకో చెప్పాలి

### సంక్షేమం ఉచితం కాదు.. రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధికి పెట్టుబడి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజూ వేడివేడి అల్పాహారం అందించే కార్యక్రమం ప్రపంచంలో మరెక్కడా లేదని, తెలంగాణలోనే ఈ వినూత్న పథకాన్ని అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం ఉచితం కాదని, అది రాష్ట్ర భవిష్యత్తు మానవ వనరులపై చేస్తున్న పెట్టుబడని పేర్కొన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండి బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో రాష్ట్ర ఉత్పత్తికి పెద్ద ఎత్తున తోడ్పడతారని, తద్వారా జీఎస్‌డీపీ వృద్ధికి దోహదం చేస్తారని చెప్పారు.సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని మునగాల గ్రామంలో పాఠశాలల విద్యార్థుల కోసం రూ.9.6 కోట్లతో నిర్మించనున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌కు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క మాట్లాడారు. 1,020 పాఠశాలల్లో చదువుతున్న దాదాపు 60 వేల మంది విద్యార్థులకు ఒకే కిచెన్ నుంచి పరిశుభ్రమైన, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వేడివేడి అల్పాహారం అందించేందుకు మునగాలలో ఈ గ్రీన్‌ఫీల్డ్ కిచెన్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు వారానికి ఆరు రోజులపాటు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగిజావ అందిస్తున్నామని చెప్పారు. ఇంటి వద్ద వంద మందికి వంట చేయడం కూడా కష్టమైన పరిస్థితుల్లో 27 లక్షల మంది విద్యార్థులకు ఏకకాలంలో అల్పాహారం అందించే కార్యక్రమం ప్రపంచంలో ఎక్కడా లేదని, ఇది తెలంగాణ ప్రభుత్వ మానవీయ దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తని అన్నారు. ఎదిగే వయసులో పిల్లలకు అవసరమైన పౌష్టికాహారం అందిస్తేనే వారు ఆరోగ్యవంతమైన మానవ వనరుగా ఎదుగుతారని చెప్పారు. అందుకే పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు చిన్ననాటి నుంచే నాణ్యమైన ఆహారం అందిస్తూ, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని వివరించారు.

#### సంక్షేమం ఉచితం కాదు.. పెట్టుబడే

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఉచితాలుగా చూడొద్దని భట్టి విక్రమార్క అన్నారు. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులపై చేస్తున్న ఖర్చు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తిరిగి ప్రయోజనం చేకూర్చే పెట్టుబడిగా అభివర్ణించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండటం, పిల్లలు చదువుకోవడం, మహిళలు ఆర్థికంగా ఎదగడం, రైతులకు పెట్టుబడి సాయం అందడం ద్వారా రాష్ట్ర ఉత్పాదకత పెరుగుతుందని చెప్పారు. రైతు భరోసా, ఉచిత విద్యుత్, సన్నబియ్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, వడ్డీలేని రుణాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు వంటి కార్యక్రమాలన్నింటి అంతిమ లక్ష్యం పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగడమేనని అన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెరిగితే ఆర్థిక కార్యకలాపాలు పెరిగి రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధికి దోహదం చేస్తాయని తెలిపారు.

#### బీఆర్ఎస్‌కు గతమే.. భవిష్యత్తు లేదు



బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తామని చేస్తున్న ప్రకటనలపై భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో స్పందించారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు అవసరమైన సంక్షేమ కార్యక్రమాలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఇప్పుడు మళ్లీ వస్తామని చెబుతున్నారని, అసలు ఏం చేయడానికి వస్తున్నారో ప్రజలకు చెప్పాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లను ఆపడానికి వస్తారా? సన్నబియ్యం పంపిణీ నిలిపివేయడానికి వస్తారా? 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఆపడానికి వస్తారా? మహిళల వడ్డీలేని రుణాలు నిలిపివేయడానికి వస్తారా? పేద విద్యార్థులకు అందుతున్న ఆర్థిక సాయాన్ని ఆపడానికి వస్తారా? అని భట్టి ప్రశ్నించారు. ప్రజలు అమాయకులు కాదని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గమనిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదని వ్యాఖ్యానించారు.

#### నవంబర్ 19న ఇందిరమ్మ కుటుంబ బీమా

?రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి భద్రత కల్పించే లక్ష్యంతో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని తీసుకురానున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. నవంబర్ 19న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. కుటుంబ యజమానికి ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక భద్రత కల్పించేలా ఈ పథకాన్ని రూపొందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పుట్టిన ప్రతి కుటుంబం తమ కుటుంబానికి భద్రత ఉందనే ధైర్యంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. దేశంలోనే ప్రత్యేకమైన పథకంగా ఇందిరమ్మ కుటుంబ బీమాను అమలు చేయనున్నట్లు తెలిపారు.

#### రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్

ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు చెందిన విద్యార్థులంతా ఒకే పాఠశాలలో ఒకే కుటుంబంలా చదువుకునేలా ఈ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంగ్లిష్ మీడియం విద్యతో పాటు క్రీడలు, స్టేడియం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని వివరించారు.

#### ప్రజలే మా కుటుంబం

కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంత ప్రజలే తమ కుటుంబమని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెబుతున్నారని, ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసే నాయకులు లభించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని భట్టి అన్నారు. ప్రజాప్రతినిధులు అధికారాన్ని ప్రదర్శించడానికి కాకుండా ప్రజలు అప్పగించిన బాధ్యతను నెరవేర్చడానికి పనిచేయాలని, ఆ కోవాలోనే ఉత్తం దంపతులు ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అభివర్ణించారు. మునగాల హెలిప్యాడ్ నుంచి సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ శంకుస్థాపన ప్రాంతం వరకు కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు సుమారు 500 బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు.

# హోర్ముజ్ జలసంధి వద్ద నౌకపై దాడి.. 11 మంది భారతీయులకు గాయాలు

హోర్ముజ్ జలసంధి వద్ద ఒక నౌకపై జరిగిన దాడిలో 11 మంది భారతీయ సిబ్బంది గాయపడ్డారు. ఒమన్ తీరంలో మంగళవారం ఆన్ పీస్ అనే వానిజ్య నౌకపై గుర్తు తెలియని వస్తువుతో దాడి జరిగింది. ఈ దాడిలో నౌకలో ఉన్న 12 మంది సిబ్బంది గాయపడ్డారు.వీరిలో 11 మంది భారతీయులు ఉన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో నౌకలో 19 మంది ఉండగా.. వారిలో 17 మంది భారతీయులు. ఈ ఘటనపై వెంటనే సమాచారం అందుకున్న ఒమన్ అధికారులు సహాయక చర్యలు ప్రారంభించారు. నౌక వద్దకు చేరుకుని గాయపడిన వారిని రక్షించారు.

# మాజీ మావో యిస్టులను తమ పార్టీలోకి ఆహ్వానించిన కవిత

- ప్రజాసేవ చేసేందుకు మాజీ మావోలు తమ పార్టీలో చేరాలన్న కవిత
- వేములవాడ ఆలయంలో మేత, నీరు లేక గోవులు మరణిస్తున్నాయని ఆవేదన

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు వేములవాడలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టులు ప్రజాసేవ చేసేందుకు తమ పార్టీలో చేరాలని ఆహ్వానించారు. వారి రాకతో తమ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆమె కీట్ వాడటాన్ని ఆమె తీవ్రంగా వ్యతిరేకించారు. ఆగమశాస్త్రం ప్రకారం కృష్ణశిలలతో నిర్మిస్తేనే ఆలయం వందల ఏళ్లపాటు నిలుస్తుందని, చారిత్రక వారసత్వాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. భక్తులు సమర్పించిన గోవులు సరైన మేత, నీరు లేక మరణిస్తున్నాయని, వాటికి కనీసం హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు కూడా జరపడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు."అడవిని వదిలేసి వచ్చిన మాజీ మావోయిస్టులు ప్రజా జీవితంలోకి రండి.. మా పార్టీ మీకు మంచి ప్లాట్‌ఫామ్" అని కవిత పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుసంధానంగా సిరిసిల్ల-వేములవాడ ప్రాంతంలో సాగునీటి పనులు చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిశానిర్దేశం కోల్పోయిందని, అందుకే ప్రజలు తమలాంటి కొత్త పార్టీల వైపు చూస్తున్నారని విమర్శించారు. అంతకుముందు, ఆమె శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.




2 లో

# మూడు ఏళ్లలో అభివృద్ధి బాటలో కళాశాల

## ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత రవి సేవలకు ఘన సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ: మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్, దేవరకొండ ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ రామావత రవి బాధ్యతలు చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా అభినందన సభ నిర్వహించనున్నారు ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి కళాశాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ప్రొఫెసర్ రామావత రవి పలు కీలకమైన మార్పులకు శ్రీకారం చుట్టారని అధ్యాపకులు తెలిపారు. ఆయన నాయకత్వంలో కళాశాల అటానమస్ హోదాను సాధించడం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందన్నారు.ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాని కళాశాల మైదానానికి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడం ఆయన చొరవకు నిదర్శనమని పేర్కొన్నారు. కళాశాల మౌలిక వసతుల అభివృద్ధితో పాటు విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ఆయన నిరంతరం కృషి చేశారని తెలిపారు.

**పెరిగిన విద్యార్థుల ప్రవేశాలు**

కళాశాలలో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు ప్రిన్సిపాల్ ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, వినూత్నమైన సృజనాత్మక ప్రచార కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చారని అధ్యాపకులు తెలిపారు. కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులు, సౌకర్యాలు, విద్యా ప్రమాణాలను విద్యార్థులకు చేరువ చేసేలా చేపట్టిన కార్యక్రమాల ఫలితంగా అడ్మిషన్ల సంఖ్య పెరిగిందన్నారు.

**అకాడమిక్ రికార్డుల నిర్వహణకు ప్రాధాన్యత**

విద్యా పరిపాలనలో క్రమశిక్షణకు పెద్దపీట వేస్తూ అకాడమిక్ రికార్డులను పద్ధతిగా, శాస్త్రీయంగా నిర్వహించేందుకు ప్రిన్సిపాల్ ప్రత్యేక శ్రద్ధ చూపారని అధ్యాపకులు పేర్కొన్నారు. కళాశాల పరిపాలనా వ్యవస్థలో క్రమబద్ధత, పారదర్శకత పెంపొందించేందుకు ఆయన తీసుకున్న చర్యలు ప్రశంసనీయమన్నారు.

**అధ్యాపకుల ప్రశంసలు**

ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ,ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత రవి నాయకత్వంలో గత మూడు సంవత్సరాల్లో కళాశాల అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోంది. పరిపాలనా అంశాలతో పాటు విద్యార్థుల భవిష్యత్తు, కళాశాల మౌలిక వసతులు, అకాడమిక్ ప్రమాణాల పెంపు వంటి అంశాలకు



ఆయన సమ ప్రాధాన్యత ఇచ్చారు" అని తెలిపారు.అధ్యాపకేతర సిబ్బంది మాట్లాడుతూ, "అందరినీ కలుపుకొని ముందుకు సాగుతూ కళాశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ రామావత రవి గారికి మూడు సంవత్సరాల సేవా ప్రస్థానంలో అభినందనలు తెలియజేస్తున్నాం" అన్నారు.

**మరిన్ని విజయాలకు బాటలు**

మూడు సంవత్సరాల సేవా కాలంలో సాధించిన విజయాలను మరింత ముందుకు తీసుకెళ్లి, కళాశాలను విద్యా, పరిపాలనా రంగాల్లో మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత రవి ముందుకు సాగుతున్నారని అధ్యాపకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ సి.లింగమయ్య, సి ఓ ఈ జి.లింగారెడ్డి, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డా.కె పృథు, ఎన్ఎస్ఎస్ సిటిఓ నాగేందర్, డాక్టర్ ఎం ప్రభాకర్, డాక్టర్ బి మకట్లాల్ డాక్టర్ కే రేణుక తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని ప్రిన్సిపాల్‌కు శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే వరకు పోరాటం ఆగదు

## టైరు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేయండి

## టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి.

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**

తెలంగాణ రాష్ట్రంలో కీలకమైన ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసే వరకు టీఎన్‌టీయూసీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి తెలిపారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో బుధవారం మిర్యాలగూడ,కోదాడ డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సుల్లో కరపత్రాలను పంపిణీ చేస్తూ ఆర్టీసీ కార్మికులను కలిశారు శీతల రోషపతి.ఈ సందర్భంగా రోషపతి మాట్లాడుతూ ఆర్టీసీలో జరగనున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో టీఎన్‌టీయూసీ అనుబంధ కార్మిక పరిషత్ బరిలో ఉందని తెలిపారు.ప్రజా సమస్యలతో నిరంతరం సంబంధం ఉన్న కార్మిక సంఘంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనే డిమాండ్‌తో పోరాటం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తమ సంఘం ప్రతిపాదిస్తున్న డిమాండ్లను వివరించారు రోషపతి.ఆర్టీసీ కండక్టర్లు,డ్రైవర్లు,ఇతర సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని,మహిళా ఉద్యోగులకు ఎనిమిది నెలల ప్రసూతి సెలవులు ఇవ్వాలని,అద్దె బస్సుల విధానాన్ని రద్దు చేయాలని,ప్రైవేట్ బస్సుల అక్రమ రవాణాను ప్రభుత్వం అరికట్టాలని డిమాండ్ చేశారు.ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మొత్తం 12 డిమాండ్లతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని తెలిపారు.ఎన్నికల్లో కండక్టర్లు,డ్రైవర్లు, ఇతర సిబ్బంది తమ సంఘం అభ్యర్థుల టైరు గుర్తుపై ఓటు వేసి



మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకన్న,చందు, నాగరాజు,రాము,నాగమణి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# కురుమల హక్కుల కోసం ఐక్య పోరాటం

## వరంగల్ విమానాశ్రయానికి దొడ్డి కొమరయ్య పేరు పెట్టాలి

## ట్యాంక్‌బండ్‌పై కొమరయ్య విగ్రహం ఏర్పాటు చేయాలి

## కురుమల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కుండే వెంకటేష్ కురుమ డిమాండ్

**గట్టుప్పల్, అక్టోబర్ 6 (నీలగిరి వార్తా ప్రతినిధి):**



కురుమల హక్కులు, ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం ఇకపై ఐక్యంగా ఉద్యమించాలని కురుమ యువతకు కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కుండే వెంకటేష్ కురుమ పిలుపునిచ్చారు. కురుమలను కేవలం ఓటు బ్యాంకుగా చూసే రాజకీయాలకు స్వస్తి పలకాలని, తమ హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడితేనే ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచగలమని అన్నారు. కురుమల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.నల్గొండ జిల్లా కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో గట్టుప్పల్ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తరతరాలుగా కురుమలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంలో ప్రభుత్వాలు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. కురుమల సంక్షేమం పేరుతో ప్రకటనలు చేయడం కాకుండా, ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని కోరారు.తెలంగాణ సాయుధ పోరాటంలో అణగారిన ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన దొడ్డి కొమరయ్యకు ప్రభుత్వాలు తగిన గౌరవం, గుర్తింపు ఇవ్వాలని వెంకటేష్ కురుమ డిమాండ్ చేశారు. ప్రజల హక్కుల కోసం పోరాడి అమరుడైన కొమరయ్య చరిత్రను భావితరాలకు చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. వరంగల్ విమానాశ్రయానికి దొడ్డి కొమరయ్య పేరు పెట్టాలని, హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొమరయ్య త్యాగాన్ని గుర్తించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు.ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలికురుమల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక కురుమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి భారీగా నిధులు కేటాయించాలని ఆయన కోరారు. కేవలం సంక్షేమ పథకాల్లో భాగస్వామ్యం కల్పించడం సరిపోదని, కురుమ కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మార్చేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, వ్యాపార రంగాల్లో కురుమ యువతకు ప్రత్యేక అవకాశాలు కల్పించాలని కోరారు.కురుమ యువతలో విద్యావకాశాలు పెంచడంతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి ప్రత్యేక శిక్షణ అందించాలని, స్వయం ఉపాధి చేసుకునే యువతకు రుణాలు, ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. గొర్రెల పెంపకం, సంప్రదాయ వృత్తి తదితర రంగాలపై ఆధారపడుతున్న కుటుంబాలకు ఆధునిక సాంకేతికత, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని అన్నారు.హక్కుల కోసం ఉద్యమించాలి కురుమల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, హామీలతో కాలయాపన చేయకుండా కార్యాచరణ చేపట్టాలని వెంకటేష్ కురుమ అన్నారు. కురుమల హక్కుల సాధన కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కురుమలు ఐక్యంగా నిలిస్తేనే తమ డిమాండ్లను సాధించుకోగలమన్నారు. కురుమల సమస్యల పరిష్కారం కోసం కేవైసీఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.గట్టుప్పల్ మండల కమిటీ ఎన్నికఅనంతరం గట్టుప్పల్ మండల కురుమ యువ చైతన్య సమితి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కుండే చంద్రయ్య కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మల్లిగ మల్లేష్ కురుమ, ప్రధాన కార్యదర్శిగా బాలం మహేష్ కురుమ ఎన్నికయ్యారు.?ఉపాధ్యక్షులుగా మల్లిగ హరికృష్ణ కురుమ, బోడిసె వెంకటేష్ కురుమ, కందాల కృష్ణ కురుమ, ప్రచార కార్యదర్శిగా అచ్చిని పవన్ కళ్యాణ్ కురుమ, కోశాధికారిగా వల్లూరి శ్రీశైలం కురుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులు కురుమ యువతను సంఘటితం చేసి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.?కార్యక్రమంలో నల్గొండ జిల్లా కేవైసీఎస్ అధ్యక్షుడు బండారు శంకర్ కురుమ, రాష్ట్ర కోశాధికారి రావుల ఐలయ్య కురుమ, ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు కాలిన మల్లేశం కురుమ, జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నం శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు దెందే మల్లేష్ కురుమతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, కురుమ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల సమితి దేవరకొండ మండల అధ్యక్షుడిగా తిరందాసు వెంకటరమణ

## నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.బి రాథోడ్

**దేవరకొండ నీలగిరి వార్త**



రాజ్యాంగం కల్పించిన ప్రజల హక్కుల ఉల్లంఘన పై ఎన్ హెచ్ ఆర్ సి ప్రజల పక్షాన నిలుస్తుందని ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్బీ రాథోడ్ అన్నారు. దేవరకొండ పట్టణానికి చెందిన సిరందాసు వెంకటరమణను దేవరకొండ మండల ఎన్ హెచ్ ఆర్ సి అధ్యక్షుడిగా నియామకం చేసినట్లు మంగళవారం తెలిపారు . ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.బి రాథోడ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషాలు తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా నియమించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. దేవరకొండ మండలంలో ఎన్ హెచ్ ఆర్ సి బలోపేతంతో పాటు ప్రజల హక్కుల ఉల్లంఘన పై తన పోరాటం కొనసాగుతుందని తెలిపారు .ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.బి రాథోడ్ ,ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బండి నరేష్ లు నియామక పత్రంతో పాటు ఐడెంటి కార్డుని అందించి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఎన్.హెచ్.ఆర్.సి డివిజన్ జిల్లా మండల సభ్యులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఆసుపత్రి వద్ద అల్పాహారం పంపిణీ

**దేవరకొండ నీలగిరి వార్త**

పితృపక్ష వారోత్సవాల సందర్భంగా దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ గుద్దేటి జంగయ్య తల్లిదండ్రులు కీర్తిశేషులు గుద్దేటి రాజయ్య రాములమ్మల జ్ఞాపకార్థం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మంగళవారం అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులు వారి అటెండర్స్ కు అల్పాహారం పంపిణీ చేసి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ ఆదేశాల మేరకు పితృపక్ష వారవత్సవాలలో భాగంగా అల్పాహారాన్ని పంపిణీ చేస్తూ గతించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని బహుత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ గుద్దేటి జంగయ్య అంజని మాట్లాడుతూ తన తల్లిదండ్రులు గతించి అనేక సంవత్సరాలు అవుతుందని వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్న గుద్దేటి జంగయ్య అంజని కుటుంబ సభ్యులను లయన్స్ సభ్యులు అభినందించారు. ఈ పితృ పక్ష వారోత్సవాలలో ఎవరైనా దాతలు గతించిన వారి జ్ఞాపకార్థంగా అన్నదాన కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కాశిరెడ్డి రవీందర్ రెడ్డి, కోశాధికారి చిలుకూరి కాశీనాథ్ ,జోన్ చైర్మన్ గాజుల ఉషారాణి, గాజుల రాజేష్ ,డాక్టర్ పి జె సామ్సన్, అవిరినేని వెంకటేశ్వరరావు, లకుమారపు మల్లయ్య ,నీల బుచ్చయ్య, జల్ల భాస్కర్ లయన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా డాక్టర్ అశోక్ మహుల్కర్ నియామకం

**నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా భారతీయ బౌద్ధ మహాసభ అధ్యక్షులు డాక్టర్ అశోక్ మహుల్కర్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ మేరకు ఎస్సీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అశోక్ కుమార్ ఈ-మెయిల్ ద్వారా అధికారికంగా సమాచారం అందజేశారు.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జాడి దిలీప్‌తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు చేసిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకున్న అనంతరం డాక్టర్ అశోక్ మహుల్కర్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినట్లు తెలిపారు. సామాజిక సేవ పట్ల ఉన్న నిబద్ధత, సమాజ సమస్యలపై అవగాహన, ముందుచూపుతో పాటు అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఈ బాధ్యతలు వంటి అంశాల్లో ఎస్సీ వర్గాలకు మరింత ప్రయోజనం చేకూరేలా సంఘం తరఫున కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువతలో సామాజిక చైతన్యం పెంపొందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.డాక్టర్ అశోక్ మహుల్కర్‌కు రాష్ట్రస్థాయి బాధ్యతలు దక్కడం పట్ల కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్సీ సంక్షేమ సంఘం నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, పలువురు సామాజిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఆయన మరింత సమర్థవంతంగా సేవలందించి ఎస్సీ వర్గాల సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## యువత అన్ని రంగాల్లో రాణించాలి

- ప్రభుత్వ విప్ విజయ రమణారావు

**నీలగిరి వార్త ప్రతినిధి**

యువత అందివచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో రాణించాల ని ప్రభుత్వ విప్ విజయ రమణారావు పిలుపునిచ్చా రు. పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లిలో ఆద్య టాక్స్ సొల్యూషన్ కార్యాలయాన్ని విప్ విజయ రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువశక్తి దేశాభివృద్ధిలో ఎంతో కీలకమన్నారు. స్వయం శక్తితో ఎదిగి, పలువురికి ఉపాధి కల్పించేలా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యాలయ నిర్వాహకులు, ఉద్యోగులను విప్ అభినం దించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, వేముల రాంమూర్తి, కౌన్సిలర్ పూదరి అనూష మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



## రెండో గిరి ప్రదక్షిణకు పోటెత్తిన భక్తజనం

### సుమారు 2 వేల మందితో వైభవంగా ప్రారంభం

కొత్తపల్లి: కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం. పరిధిలోని స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రెండో గిరి ప్రదక్షిణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. సుమారు రెండు వేల మందికి పైగా భక్తులు పాల్గొని గిరి ప్రదక్షిణలో భాగస్వాములయ్యారు.కార్యక్రమాన్ని ముందుగా గోమాత పూజతో ప్రారంభించి, అనంతరం హనుమంతునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని భక్తులు గిరి ప్రదక్షిణకు బయలుదేరారు. భక్తులు శాస్త్రోక్త పద్ధతిలో, భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ చేపట్టారు.ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తుల నామస్మరణలతో మార్మోగాయి. గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేశారు.రానున్న మూడో గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని మరింత ఘనంగా నిర్వహించాలని ఆలయ కమిటీ నిర్ణయించింది. జిల్లాలోని వివిధ ఆలయాల పండితులు, అర్చకులను ఆహ్వానించి సన్మానించడంతో పాటు, పేద విద్యార్థులకు పుస్తకాలు అందజేయాలని నిర్ణయించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు, సేవా కార్యక్రమాలకు కూడా వేదికగా నిలుస్తుందని ఆలయ కమిటీ బండ గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.ఈయొక్క కార్యక్రమంలో డాక్టర్ రాజ భాస్కర్ రెడ్డి, బోగ సుదర్శన్, పెద్ది కొమురయ్య, ముత్యం గణపతి, బండ కిషన్ రెడ్డి, మరియు సుమారు రెండు వేలవరకు భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు



## అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు ఘన సన్మానం

### సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా అచలాపూర్‌లో కార్యక్రమం

**నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా సేవ, అంకితభావాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలను ఘనంగా సన్మానించారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ సూచనలతో, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నౌనూరి సుధీర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం తాండూర్ మండలం అచలాపూర్ గ్రామంలో ఈ కార్యమంత్రి నరేంద్ర మోదీ ప్రజా సేవకు ప్రతీకగా నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 17 వరకు దేశవ్యాప్తంగా అంగన్వాడీ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో పసిపిల్లలకు పౌష్టికాహారం అందించడం పౌరులుగా తీర్చిదిద్దడంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. ఇంటి వద్ద తల్లిదండ్రులు పిల్లలను ఎలా ప్రేమగా చూసుకుంటారో, అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే ప్రతి చిన్నారిని అంతే ఆప్యాయతతో చూసుకుంటున్న అంగన్వాడీ దీదీల సేవలు అభినందనీయమని కొనియాడారు.ఈకార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు కొందు రవి, రేవెల్లి శ్రీనివాస్, బీజేపీ నాయకులు ఈర్ల సంతోష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి అద్వాల సతీష్, వార్డు సభ్యులు వరిమడ్ల విజయ్, గంగాధరి శ్రీనివాస్, ఏముర్ల రవి కుమార్, బొగరపు సతీష్, కౌటం రమేష్, ఎల్లెల శ్రీనివాస్, సంగర్తి భాణేష్, ఉపేందర్, జూపాక నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# నగరాన్ని సుంధరంగా అభివృద్ధి చేస్తాం: మేయర్ కొలగాని శ్రీనివాస్

### 47 వ డివిజన్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన.



**నీలగిరి వార్త ప్రతినిధి**

నగర అభివృద్ధి... సంక్షేమానికి మా పాలకవర్గం పెద్దపీట వేస్తోందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధిలో భాగంగా మంగళవారం 47 వ డివిజన్ లో మేయర్ కొలగాని శ్రీనివాస్ పర్యటించారు. డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ గాజ రమ శివరాం తో కలిసి నగరపాలక సంస్థ కు చెందిన రూ. 10 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం కు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం డివిజన్ లో ఉన్న పెండింగ్ సమస్యలు తనిఖీ చేసి పరిశీలించారు. స్థానిక ప్రజలను పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమస్యలను మేయర్ దృష్టికి తేవడంతో స్పందించిన మేయర్ త్వరలోనే సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ. . కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో కరీంనగర్ నగరపాలక సంస్థ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు మా పాలకవర్గం కృషి చేస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రి సలహా సూచనలతో నగర ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంలో పెద్ద పీట వేశామని తెలిపారు. బండి సంజయ్ కుమార్ గారి సూచన మేరకు నగరంలో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించామో అంతకు రెట్టింపుగా ఆడబిడ్డల సంస్కృతి, సాంప్రదాయమైన బదుకమ్మ వేడుకలు, దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. నగర వ్యాప్తంగా తొమ్మిది రోజుల పాటు కన్నుల పండగలా సాగే బతుకమ్మ వేడుకలకు 66 డివిజన్లలో బతుకమ్మ పాయింట్ల తో పాటు చివరి రోజు నిమజ్జనం పాయింట్ల వద్ద కూడ భారీ ఏర్పట్లు చేసి అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. నగర అభివృద్ధి లో భాగంగా 47 వ డివిజన్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి... ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. నగరపాలక సంస్థ ఎంజిఎఫ్ నిధుల నుండి గతం 20 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. అంతే కాకుండా 15 ఫైనాన్స్ నిధుల నుండి 25 లక్షల నిధులతో డివిజన్ లో త్వరలోనే మంచి నీటి పైపులైన్ పనులకు శ్రీకారం చుట్టి మూడు కాలనీల్లో ప్రజల త్రాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. అర్బన్ చాలేంజ్ ఫండ్ స్కీంలో ప్రతిపాదనలు ఇప్పటికే సిద్దం చేసి టెండర్ ప్రక్రియ చేపట్టామని తెలిపారు. త్వరలోనే యూసిఎఫ్ నిధులతో నగరంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి నగరాన్ని సుంధర నగరంగా మార్చుతామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నగరపాలక సంస్థ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ హరిత





**నీలగిరి వార్త ప్రతినిధి**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కె.హరిత మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు.ఆసుపత్రిలోని పలు వార్డులలో చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వైద్య సేవలు, మందులు, అల్పాహారం, భోజనం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో లిఫ్ట్ పనిచేయకపోవడంతో రోగులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గుర్తించి మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తెచ్చామని తెలిపారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.అంతకుముందు ఆసుపత్రి ప్రాంగణంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను కలెక్టర్ ప్రారంభించారు. రోగులు, వారి సహాయకులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని, పరిశుభ్రత పాటించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ క్యాంటీన్ ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉపాధి లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు కిరణ్, వైద్యులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి పేరుతో దోపిడీ వ్యాపారమా?

### పార్ట్‌టైమ్ వైద్యులు.. ఫుల్‌టైమ్ బిల్లులు!

**నీలగిరి వార్త ప్రతినిధి:**




వైద్యం అంటే ప్రాణాలను కాపాడే పవిత్రమైన సేవ. అయితే కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవల కంటే ఆసుపత్రి నిర్వహణ, మందుల విక్రయాలు, వైద్య పరీక్షలు, బెడ్ ఛార్జీలే ప్రధాన ఆదాయ మార్గాలుగా మారుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైద్యుల అందుబాటు నుంచి రోగికి రాసే మందులు, చేయించే పరీక్షల వరకు ప్రతిదానిపైనా పారదర్శకత అవసరమన్న డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలోని కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో శాశ్వతంగా అందుబాటులో ఉండే వైద్యుల కంటే, వారానికి ఒకటి రెండు రోజులు లేదా పరిమిత సమయం మాత్రవేచేశారా? లేక అదనపు మందులు, పరీక్షలతో బిల్లులు పెరుగుతున్నాయా? అనే అనుమానాలు రోగులు, వారి కుటుంబ సభ్యుల్లో వ్యక్తమవుతున్నాయి.చిన్న జ్వరానికే భారీ మందుల జాబితా.. సాధారణ అనారోగ్యానికే వరుస పరీక్షలు.. అవసరానికి మించి ఆసుపత్రిలో చేర్పించాల్సిన పరిస్థితులు ఉన్నాయన్న ఆరోపణలపై వైద్యారోగ్య శాఖ సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.బెడ్‌పై రోగి.. పెరుగుతున్న బిల్లు చికిత్స కోసం ఆసుపత్రిలో చేరిన తర్వాత బెడ్ ఛార్జీలు, నర్సింగ్ ఛార్జీలు, వైద్యుల సందర్శన రుసుములు, పరీక్షల ఖర్చులు, మందుల బిల్లులు ఇలా ఒక్కొక్కటి చేరుతూ చివరకు సామాన్య కుటుంబానికి భారంగా మారుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని పలువురు వాపోతున్నారు.అసలు చికిత్స ఖర్చెంత? అదనపు ఛార్జీలు ఎందుకు? ఏ పరీక్ష ఎందుకు అవసరం? ఏ మందు ఎందుకు సూచించారు? అనే వివరాలను రోగికి స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉంది.అధికారుల తనిఖీలు.. కేవలం కాగితాలకే పరిమితమా?ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణ, వైద్యుల అర్హతలు, సిబ్బంది అందుబాటు, మౌలిక వసతులు, అగ్నిమాపక భద్రత, ల్యాబ్, ఫార్మసీ నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాల్సి ఉంది. అయితే తనిఖీలు జరుగుతున్నా అక్రమాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు నిజమైతే.. వాటిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అన్న ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.ముఖ్యంగా చిన్న క్లినిక్‌లపై మాత్రమేం కావడంతో జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు ప్రైవేట్ ఆసుపత్రులపై సమగ్ర తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.ప్రతి ఆసుపత్రిలో అర్హత కలిగిన వైద్యులు అందుబాటులో ఉన్నారా? అనుమతులు, భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా? రోగులకు అవసరమైన చికిత్సలే అందుతున్నాయా? మందులు, పరీక్షల విషయంలో పారదర్శకత ఉందా? బిల్లుల పేరుతో రోగులపై అనవసర భారం పడుతున్న అధికారుల మౌనం వీడేది ఎన్నడు?.

## సీఐ బదిలీ సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు

**సంగారెడ్డి, అక్టోబర్ 6, వార్త దీపిక న్యూస్ :**

స్థానిక సిసిఎస్ పోలీసు స్టేషన్‌లో సీఐగా విధులు నిర్వహించిన శివకుమార్ బదిలీపై వెళు_న్న సందర్భంగా పోలీస్ సిబ్బంది, ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సీఐగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి సమస్యలను సానుకూలంగా స్పందించారన్నారు. అనంతరం సీఐ శివకుమార్ మాట్లాడుతూ తన విధుల నిర్వహణలో సహకరించిన పోలీస్ సిబ్బందికి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఎస్ఐ. శ్రీకాంత్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.





# పెద్దేవంలో ఘనంగా జక్కంపూడి రాజా జన్మదిన వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా జన్మదిన వేడుకలు యువజన విభాగం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా, ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజనగరం నియోజకవర్గ పరిశీలకులు తోట రామకృష్ణ హాజరై, కేక్ కట్ చేసి జక్కంపూడి రాజాకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తోట రామకృష్ణ మాట్లాడుతూ, జక్కంపూడి రాజా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే ప్రజా నాయకుడని కొనియాడారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగాన్ని రాష్ట్ర స్థాయిలో సమర్థవంతంగా నడిపిస్తూ, యువతలో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారని ప్రశంసించారు. తన తండ్రి దివంగత జక్కంపూడి రామ్మోహనరావు ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ ప్రజా సేవలో ముందుంటున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రాజా రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, దేవుని దయతో నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో తులతూగుతూ ప్రజలకు మరింతగా సేవ చేసే స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో గ్రామ కమిటీ అధ్యక్షుడు బట్టు సుబ్బారావు, గ్రామ మాజీ సర్పంచ్ వెంకటరావు, మాజీ ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, బూత్ కన్వీనర్లు కోడి గంగారావు, నల్లాకుల వేణు గోపాల కృష్ణ, వేము రామారావు, మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ చముకూరి సత్యనారాయణ, చింతా వెంకటస్వామి, తిరిగిపల్లి సుబ్బారావు, కొవ్వూరు నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షుడు కవల నాగేశ్వరరావు, నామన వెంకటేశ్వరరావు, ఇంటి వెంకటేశ్వరరావు, బెజవాడ వీర్రాజు, గెడ్డం వెంకటేష్, ఇంటి నాగేశ్వరరావు, బట్టు బాలాజీ, కంకిపాటి కన్నా, కవల కొండబాబు, బెజవాడ మణికంఠ, తిగిరిపల్లి నాని, తిగిరిపల్లి రాజ్‌కుమార్ తదితర నాయకులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జక్కంపూడి రాజాకి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు.



## జనసేన సీనియర్ నాయకుడు వెంకటేశ్వరరావు కన్నుమూత.

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు: జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి, సీనియర్ నాయకుడు మారిశెట్టి (గాయత్రి) వెంకటేశ్వరరావు (72) మంగళవారం అనారోగ్యంతో కన్నుమూశారు. గతంలో ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భావం నుంచి ఆయన అనేక రాజకీయ, సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని, కొవ్వూరు నియోజకవర్గం ఇన్చార్జిగా ప్రజాక్షేత్రంలో తనదైన ముద్ర వేశారు. అనంతరం జనసేన పార్టీలో చేరి, పార్టీ చేపట్టిన పలు ఉద్యమాల్లోనూ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లోనూ క్రియాశీలక నేతగా ముందంజలో నిలిచారు. నియోజకవర్గంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఆయన అకాల మరణం పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న జనసేన శ్రేణులు, మద్దతుదారులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అకాల మరణం చెందిన వెంకటేశ్వరరావుకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వెంకటేశ్వరరావు మృతి వార్త తెలిసిన వెంటనే కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి కొవ్వూరులోని ఆయన నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జనసేన నియోజకవర్గం ఇన్చార్జ్ టీవీ రామారావు, బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర బోడపాటి ముత్యాలరావు పిల్లలమర్రి మురళీకృష్ణ సుంకర సత్తిబాబు, ప్రభాత్ చంద్ర,నామన చిన్న బూరయ్య, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణతో పాటు నియోజకవర్గానికి చెందిన పలువురు జనసేన, కూటమి నాయకులు వెంకటేశ్వరరావు పార్థివదేహానికి నివాళు లర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ శోకసంతప్త కుటుంబ సభ్యులకు తమ గాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.



## మృతి చెందిన బాల్య మిత్రుని కుటుంబానికి చేయూత

### -రూ.లక్ష 31వేల సహాయం అందించిన మిత్రులు

**వార్తా ప్రతినిది**

అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిన బాల్యమిత్రుడి కుటుంబానికి మిత్రులు ఆర్థిక సాయం అందించారు. మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీకి చెందిన బొజ్జ బానయ్య (65)అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా మంథని పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న కొంతమంది బాల్యమిత్రులు మానవతా దృక్పథంతో తల కొంత జమ చేసి లక్ష 31 వేల రూపాయలను వారి కుటుంబానికి అందజేశారు.మాతో కలిసి మెలిసి ఉన్న బానయ్య మృతి చెందడం బాధాకరమని, కుటుంబ పెద్ద కోల్పోవడంతో బాధిత కుటుంబానికి ఆసరాగా ఉంటుందని బాల్య మిత్రులందరం కలసి బాధిత కుటుంబానికి మాకు చేతనైనంత మొత్తాన్ని అందించినట్లు బాల్యమిత్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు కే పాండురంగమూర్తి, డాక్టర్ ఎన్ సురేష్ కుమార్, వి శంకర్ లింగం, ఆర్ సదాశివ్, ఐ రాజేంద్రప్రసాద్, జె మధుకర్, ఆర్ రమేష్, టి శ్రీనివాస్, ఎండి సర్దార్ ఖాన్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## దొమ్మేరులో రూ.1.40 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు: కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో 'వికసిత్ భారత్' పథకం ద్వారా రూ. 1.40 కోట్ల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు టిడిపి నాయకులు శంకుస్థాపన చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పెండ్యాల అచ్యుతరామయ్య (అచ్చిబాబు) సహకారంతో, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రత్యేక చొరవతో రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో గ్రామంలోని రైస్ మిల్లు నుండి జగన్ కాలనీ వరకు రూ. 48 లక్షలు, జగన్ కాలనీ నుండి మార్టేరు పక్కిలంక మెయిన్ రోడ్డు వరకు రూ. 44 లక్షలు, అలాగే దొమ్మేరు నుండి నందమూరి వెళ్లే కూరగాయల మార్కెట్ రోడ్డు బైపాస్ వరకు రూ. 48 లక్షల వ్యయంతో నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. సొసైటీ అధ్యక్షులు గారపాటి రామకృష్ణ, గ్రామ టీడీపీ అధ్యక్షులు మురుమళ్ల సత్యనారాయణ మూర్తి, పంచాయతీ ఈవో ఖాసీం, యలమర్తి రాంబాబులు ఉమ్మడిగా ఈ అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు కే.వి.కే. రంగారావు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు పెండ్యాల అచ్యుతరామయ్యలకు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దఎత్తున నిధులు వస్తున్నాయని, దొమ్మేరు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, టీడీపీ నాయకులు వీరన్న సతీష్ ప్రతాప్, జుజ్జవరపు నాగేశ్వరరావు, పెండ్యాల బాబురావు, ఆకాశం సత్యనారాయణ, పెండ్యాల అప్పారావు, ముదునూరి బోస్ రాజు, వీరబాబు, బొంతా శ్రీకాంత్, గారపాటి ప్రసాద్ పాల్గొన్నారు



# పార్టీలు గుర్తించకున్న ప్రజలు గుర్తుపెట్టుకుంటారు..









**క్రమశిక్షణకు కొలమానం బోర్లకుంట వెంకటేష్ నేత..**

**కోల్ బెల్ట్ రాజకీయా రూపురేఖలను మార్చే సాహసి**

## వెంకటేష్ నేత?..

**నీలగిరి వార్త ఆదిలాబాద్**

అనిల్ భగత్ : దేశంలో ఏ మూలలో ఎన్నికలు జరిగినా బీజేపీ పార్టీ బలపరచిన అభ్యర్థి గెలుపు కోసం కమలనాథుల ఆదేశాల మేరకు సాఫ్రన్ ఇండియా లక్ష్యంగా నిబద్ధతతో పనిచేస్తున్న నాయకుడు పెద్దపల్లి మాజీ ఎంపీ డాక్టర్ బోర్లకుంట వెంకటేష్ నేత. అబ్కారీ శాఖలో ఉన్నత స్థాయిలో విధులు నిర్వహించి ఎనిమిదేళ్ల క్రితం తన ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి అడుగులు వేసి మొదటి దశలో నాడు చెన్నూరు రాజకీయాల లెక్కలు తారుమారు చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో తిరుగులేని నాయకుడు బాల్క సుమన్ పై బలమైన అభ్యర్థిగా నిలిచి గట్టి పోటీ ఇచ్చి రాష్ట్ర రాజకీయాల దృష్టిని ఆకర్షించి ఆలింగనం చేసుకుని చెన్నూరు నియోజకవర్గంలో రెండోవ స్థానంలో ఈ నేత నిలిచారు. నాడు గులాబీ పార్టీ గుండెలో గుబులు రేపిన వెంకటేష్ నేతకు స్వయంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంపీ టికెట్ ఇచ్చి పార్టీలోకి ఆహ్వానించారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గెలిచి అందరి తలలో నాలుకలా ఉండటంలో తనను మించిన వారు లేరనేది అత్యధికుల అభిప్రాయం. అధికార పార్టీ కావచ్చు ప్రతిపక్ష పార్టీల కావచ్చు నేత ఏ పార్టీలోకి మారిన పార్టీ సిద్ధాంతం కోసం పనిచేస్తూనే పిడికెడు అంత ఆత్మగౌరవం కోసం ఎవరి ముందు తలవంచని, మోకరిల్లని మనిషి నేత అంటూ అన్ని రాజకీయ పార్టీలు తన వీలునామా రాసుకున్నాయి అంటే అర్థం చేసుకువచ్చు నేత నిబద్ధత ఏమిటో. క్రమశిక్షణకు కొలమానంగా నిలుస్తూ పైకి కనిపించకుండా జాగ్రత్త పడుతూ ఢిల్లీ నుంచి గల్లి దాకా బ్యూరోక్రాట్ వ్యవస్థను కదిలిస్తున్న అసామాన్య శక్తి వెంకటేష్ నేత అంటూ పెద్దపల్లి పార్లమెంట్ వ్యాప్తంగా ప్రజల్లో తీవ్ర చర్చ జరుగుతుంది. మా సమస్య ఇది అయ్యా అంటూ పార్లమెంట్ వ్యాప్తంగా నేతను ఆశ్రయించిన వారిపట్ల రాజకీయ పార్టీలు అంటూ వ్యత్యాసం చూపకుండా సమస్య పరిష్కారం కోసం స్పందిస్తున్న ప్రజా హృదయ స్పందన వెంకటేశ్ నేత. ఓ వ్యక్తి మరో రాష్ట్రంలో ఎదురుకుంటున్న జటిలమైన సమస్య గురించి జాతీయ నాయకుడు మంద కృష్ణ వద్దకు వచ్చి తన సమస్య చెప్పుకుంటు కంటతడి పెట్టాడు. సమస్య మరో రాష్ట్రానికి చెందినది కావడంతో ఏమిచేయాలో తెలియని స్థితి అంటూ మంద కృష్ణ అనడంతో అక్కడే ఉన్న వెంకటేష్ నేత నిమిషాల వ్యవధిలో సమస్య పరిష్కరించారు.

**కోల్ బెల్ట్ రాజకీయా రూపురేఖలను మార్చే సాహసి వెంకటేష్ నేత..**

రెండు మూడు దశాబ్దాల కోల్ బెల్ట్ రాజకీయాలను దగ్గరగా పరిశీలిస్తున్న వారు కోల్ బెల్ట్ రాజకీయాలంటే అసహ్యంగా చూస్తున్నారు. నాయకులను గుప్పెట్లో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వాలను కీలుబొమ్మగా చేసి ప్రజాస్వామ్యాన్ని ఆడుకుంటూ, వాడుకుంటూ, అమ్ముకుంటూ వ్యాపారం చేస్తున్న ముఠాల బలమైన అస్త్రం మావోయిస్టు కరపత్రాలు అంటే అతిశయోక్తి కాదు. కోల్ బెల్ట్ లో కొందరు అధికారంలో ఎవ్వరు ఉన్న వారితో రహస్యా ఒప్పందం చేసుకోవడం అక్కడ ఆనవాయితీ. అందులో భాగంగా మావోయిస్టుల పేరుతో కరపత్రాలు విడుదల చేయడం మరో బృందం ప్రచారం చేయడంతో రెండు దశాబ్దాలుగా ప్రజల దృష్టి మళ్ళించి తెరవెనుక నీచ రాజకీయాలు చేస్తూ దేశద్రోహానికి పునాదిరాళ్ళు వేసుకున్నారు. అధికారంలో ఉన్న నాయకులు గన్ మెన్ లను పెంచుకోవడం కోసం, ప్రభుత్వ అధికారులకు పోస్టింగ్ కోసం, ఉద్యోగుల నుంచి సెటిల్ మెంట్స్ పేరుతో దోచుకోవడం లక్ష్యంగా మావోయిస్టుల కరపత్రాలు ఉపయోగపడ్డాయి. మావోయిస్టుల పేరుతో కొందరు చేస్తున్న రాజకీయాలకు ఆవగింజంత అవకాశం ఇవ్వని నేతగా గుర్తింపు పొందిన నేత బోర్లకుంట వెంకటేష్ కోల్ బెల్ట్ రాజకీయాల రూపురేఖలను మార్చే సాహసి అంటూ పేర్కొంటున్నారు.

# ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల కోసం ముస్తాబవుతున్న.

## శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రానున్న ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను పురస్కరించుకుని 41వ డివిజన్, విశ్వనాథ కాలనీ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు.వేడుకలకు వచ్చే మహిళలు, భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు ఆలయ పరిసరాల్లో చెట్ల కొమ్మల తొలగింపు, కలుపు మొక్కల తొలగింపు, ప్రాంగణ శుభ్రత వంటి పనులు మున్సిపాలిటీ సిబ్బంది సహకారంతో నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ కర్నె రవీందర్ గారి సూచనల మేరకు జి డబ్ల్యు ఎం సి జవాన్లు మున్సిపాలిటీ సిబ్బంది సమన్వయంతో చేపట్టారు.బతుకమ్మ వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు కొనసాగుతున్నాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు.





# వరంగల్‌లో నేటి నుండి రెండు రోజుల పాటు నీటి సరఫరాకు అంతరాయం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పైప్‌లైన్ లీకేజీ కారణంగా మడికొండ రైల్వే ట్రాక్ సమీపంలో నేడు మరమ్మతు పనులు చేపట్టనున్నారు. దీంతో 60 ఎంఎల్‌డీ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (బ్లూ) నుంచి నీటి సరఫరాను రెండు రోజుల పాటు నిలిపివేయడం లేదా అంతరాయం కలిగే అవకాశం ఉంది.దీంతో పరకాల, వర్ధన్నపేట, ఘన్‌పూర్, వరంగల్ తూర్పు నియోజకవర్గాల పరిధిలోని పలు ప్రాంతాల్లో నీటి సరఫరాపై ప్రభావం పడనుంది.ప్రభావిత ప్రాంతాలు పరకాల నియోజకవర్గం: స్తంభంపల్లి, వసంతాపూర్, దుప్పకుంట, గాడెపల్లి, బొల్లికుంట. వర్ధన్నపేట నియోజకవర్గం:నక్కలపల్లి, ఆలీపూర్, జక్కలోద్ది, అమ్మవారిపేట, బట్టుపల్లి, కడిపికొండ, రాంపేట, కుమ్మరిగూడెం, అయోధ్యాపురం, తారాలపల్లి, మడికొండ, బాలాజీనగర్, దేవన్నపేట, ఎల్లాపూర్, మునిపల్లి.ఘన్‌పూర్ నియోజకవర్గం:రాంపూర్, ఉనికిచర్ల, టేకులగూడెం.వరంగల్ తూర్పు నియోజకవర్గంశివనగర్, పుప్పాలగుట్ట, చింతల్, ఫోర్ట్ వరంగల్, శంభునిపేట, రంగశాయిపేట, సుభాష్‌నగర్, కరీమాబాద్, పెరుకవాడ, మిల్స్ కాలనీ, బీరన్నకుంట.మరమ్మతు పనులు పూర్తయిన అనంతరం నీటి సరఫరాను పునరుద్ధరించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభావిత ప్రాంతాల ప్రజలు రెండు రోజుల పాటు నీటిని ముందుగానే నిల్వ చేసుకోవాలని సూచించారు.

# ఓబిసి మోర్చా వరంగల్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నరేంద్ర మోడీ 25 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా నెలరోజుల సేవా సంకల్ప అభియాన్ లో భాగంగాఓబీసీ మోర్చారాష్ట్ర అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్ ఆదేశానుసారం మంగళవారం ఉదయం శివనగర్ మండల పరిధిలోని కిల వరంగల్ జంక్షన్ వద్ద బిజెపి ఓబీసీ మోర్చా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణ రవీందర్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్, ఓబిసి మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు కూచన క్రాంతి కుమార్ హాజరై ట్రాఫిక్ రూల్స్ పాటించాలని,ప్లా కార్డ్స్ ని ప్రదర్శిస్తూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని వాహనదారులకు రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ జిల్లా పదాధికారులు బండి సుజాత పేరాల భాస్కర్, జెట్లింగ్ శివప్రసాద్ తాళ్ల పల్లి శ్రీనివాస్, మెంతుల యాదగిరి, వల్లే రమేష్, ముత్తినేని లక్ష్మణ్, బోడో కుంట్ల శివశంకర్, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు ఎరుకల రఘునారెడ్డి ఆడెపు వెంకటేష్, శివనగర్ మండలాధ్యక్షులు మొహమ్మద్ రఫీ, మండల నాయకులు సూర శ్రీను, వైట్ల గణేష్, సుంచు కేశవ్,చంద్రమోహన్, వీరస్వామి, ప్రభాకర్, విజయ్, సతీష్, శ్రీనివాస్ మహిళా నాయకులు మార్త ఉషారాణి,బేబక్క తదితరులు పాల్గొన్నారు.




# భద్రకాళి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన.

వరంగల్ సీపీ ఎన్. శ్వేతా, ఐపీఎస్.

వరంగల్ నగరంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ భద్రకాళి దేవస్థానంలో ఈ నెల 11 వ తేదీ నుండి ప్రారంభం కానున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ముందస్తు భద్రతా ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉత్సవాల సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ తరపున చేపడుతున్న చర్యలను సిపి గారు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ పరిసరాలు, క్యూలైన్లు, పార్కింగ్ స్థలాలు భద్రతా విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, అడిషనల్ డీసీపీ (అడ్మినిస్ట్రేషన్) రాయల ప్రభాకర్ రావు, హన్మకొండ ఏసీపీ నర్సింహారావు, ట్రాఫిక్ ఏసీపీ టి.సత్యనారాయణ, మట్టెవాడ, ఇంతేజర్ గంజ్, మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్లు, ఆలయ పాలక మండలి, అర్చకులు పాల్గొన్నారు.



# దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాల ఆహ్వాన పత్రిక కమిషనర్‌కు అందజేత.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భద్రకాళి దేవాలయంలో ఈ నెల 11 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనున్న దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ఆలయ కార్యనిర్వహణ అధికారి సునీత, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టీ. వెంకన్నను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, కల్యాణోత్సవం, ఊరేగింపు తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్‌ను ఉత్సవాలకు హాజరు కావాలని వారు ఆహ్వానించారు



# 337 మంది ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మహబూబాబాద్ జిల్లాలో ఉపాధ్యాయుల ఖీ=గా హాజరు నమోదుపై కలెక్టర్ స్నేహ శబరీశ్ ప్రత్యేక తనిఖీ చేపట్టారు. ఖీ=గాలో హాజరు నమోదు చేయని 337 మంది ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సంబంధిత వీజూలు పూర్తి వివరాలతో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. పాఠశాలల్లో హాజరు విషయంలో నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. ఖీ=గా విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు లో చోటు సాధించిన.

## కరాటే మాస్టర్ ధామేర శంకర్‌కు సీపీ ఎన్.శ్వేత, ఐపీఎస్ అభినందనలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో , ఆగస్టు 16వ తేదీన చెన్నైలో నిర్వహించిన కరాటే పోటీల్లో నిరవధికంగా ఆరు గంటల పాటు కరాటే ప్రదర్శన నిర్వహించి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించిన హనుమకొండ నయీమ్ నగర్ ప్రాంతానికి చెందిన కరాటే మాస్టర్ ధామేర శంకర్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపీఎస్ అభినందించారు.ఈ సందర్భంగా సీపీ శ్వేత మాట్లాడుతూ, కఠోర సాధన, పట్టుదలతో అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి గిన్నీస్ వరల్డ్ రికార్డు సాధించడం అభినందనీయమని అన్నారు. ధామేరా శంకర్ సాధించిన ఈ ఘనత, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు.



# బతుకమ్మ, దసరా ఉత్సవాలకై సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు.

## వరంగల్ సీపీ ఎన్.శ్వేతా, ఐపీఎస్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ ఉర్సుగుట్టలోని రంగలీలా మైదానంలో ఈ నెల 10 నుండి 20 వ తేదీ వరకు నిర్వహించనున్న బతుకమ్మ, దసరా ఉత్సవాల ఏర్పాట్లపై మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో దసరా ఉత్సవ కమిటీ వారు నిర్వహించిన సన్నాహక సమావేశానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేతా, ఐపీఎస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా ప్రణాళికతో ముందుకు సాగుతుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపడతామని తెలిపారు. ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, మౌలిక వసతులు, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు తదితర అంశాలపై సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని సీపీ సూచించారు. ప్రతి శాఖ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, ఇతర శాఖలతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, మున్సిపల్ కమిషనర్ వెంకన్నతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, అధికారులు, దసరా ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# ఎస్ఐఆర్ ఫేజ్--2లో పరకాల నియోజకవర్గం రాష్ట్రంలోనే ప్రథమ స్థానం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతానికి కృషి చేసిన బీఎల్ఏలు, బీఎల్ఓలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు కృతజ్ఞతలు గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలి.పరకాల నియోజకవర్గ ముఖ్య నాయకులు సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మంగళవారం హనుమకొండ భవన్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల నియోజకవర్గ ముఖ్య నాయకులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఆర్ ఫేస్2 ప్రక్రియలో పరకాల నియోజకవర్గంలో ఓటర్ జాబితా ప్రక్షాళన కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్నామని అన్నారు. ఇందుకు సహకరించిన బిఎల్ఎ లు, బిఎల్ఓ లు, క్లస్టర్ ఇంచార్జిలు, మా మండల, పట్టణ, డివిజన్ అధ్యక్షులకు, కౌన్సిలర్లు, సర్పంచులు, గ్రామ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎస్ఐఆర్ ఫేజ్ 1 ప్రక్రియలో రాష్ట్రంలో 2 వ స్థానం సాధించామన్నారు. మీ కృషివల్లే పరకాల నియోజకవర్గంలో 41 వేలు 945 నోటీసులను పరిష్కారం చేసి, అర్హులను కాపాడగలిగామన్నారు. ప్రతి ఓటును కాపాడుకోవడం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడమేనని, ఓటు హక్కు లేని వారిని గుర్తించి కొత్త ఓటర్గా నమోదు చేసేలా ప్రోత్సహించాలన్నారు. వరంగల్, నల్గొండ, ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికలకు గ్రాడ్యుయేట్స్ ఓటర్ల నమోదు కార్యక్రమం చేపట్టుటపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.2024 ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరకాల నియోజకవర్గం లో 14,822 ఓట్లు ఉన్నాయన్నారు. పరకాల టౌన్ గీసుగొండ, సంగం మండల కేంద్రాలలో గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కేంద్రాన్ని ప్రారంభించాలని తెలిపారు. అలాగే గ్రామ, వార్డు స్థాయి పార్టీ పూర్తి కమిటీల నియామకం , ఫ్రంటల్ ఆర్గనైజేషన్ ఎన్నికల తీరుపై చర్చించారు.

## పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో పతకాలు సాదించిన పోలీసు క్రీడాకారులను అబినందించిన-

వరంగల్ సీపీ ఎన్.శ్వేతా, ఐపీఎస్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హైదరాబాద్ లోని తెలంగాణ పోలీస్ అకాడమీలో సెప్టెంబర్ 27 నుంచి 30 వరకు నిర్వహించిన 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో విధులు నిర్వహిస్తున్న 12 మంది పోలీసు క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. బ్యాడ్మింటన్ ఆటలో ఒక బంగారు పతకము, మూడు బ్రాంజ్ మెడల్స్, టేబుల్ టెన్నిస్ ఆటోలో ఐదు బ్రాంజ్ మెడల్స్, లాండ్ టెన్నిస్ ఆటలో ఒక బ్రాంజ్, ఒక సిల్వర్ రెండు బ్రాండ్ మొత్తము 12 పథకాలు సాధించారు. పతకాలు సాధించిన ఎ ఆర్ అడిషనల్ డి.సి.పి.వి.శ్రీనివాస్, ఎసిపి.మధుసూదన్, ఎఆర్ ఎసిపి. లు పి.అనంతయ్య, కె. నాగయ్య, ఎసిపి.పి.నర్సయ్య, ఎస్సై. ఎ.సురేష్, మహిళా ఎఎస్సై ఇ.జమునారాణి, మహిళా హెడ్ కానిస్టేబుల్ యన్.స్వర్ణలత, హెడ్ కానిస్టేబుల్ లు యస్.ఓదెలు, శ్రీరాములు, కానిస్టేబుల్ లు కె.వేణుచారి, పి.తులసీదాస్ లు వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారు సాధించిన పతకాలను పరిశీలంచిన కమిషనర్ క్రీడాకారులను అభినందించి వారి ప్రతిభను ప్రశంసించారు. పోలీసు విధులను సమర్ధవంతంగా నిర్వహించడంతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచి పోలీస్ శాఖకు పేరు తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. విధి నిర్వహణతో పాటు శారీరక దారుఢ్యం, క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సిబ్బందికి సూచించారు. భవిష్యత్న?తలో మరిన్ని క్రీడా పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధించాలని క్రీడాకారులను ప్రోత్సహించారు.



# తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్‌రెడ్డికి.

## మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు ఘన సన్మానం.

## బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో మర్యాదపూర్వక భేటీ.

1984--89 నాటి అసెంబ్లీ జ్ఞాపకాలు, ఛలోక్తులను నెమరువేసుకున్న ఇరువురు.

జర్నలిస్టుల సంక్షేమానికి మరింత కృషి చేస్తారని ఆశాభావం!

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా సీనియర్ సంపాదకులు కే. శ్రీనివాస్ రెడ్డి రెండోసారి నియమితులైన సందర్భంగా వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన ఈ భేటీలో కే. శ్రీనివాస్ రెడ్డిని శ్రీరాములు శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య సుదీర్ఘకాల అనుబంధం, గత స్మృతులు ప్రస్తావనకు వచ్చాయి. 1984 నుంచి 1989 వరకు వన్నాల శ్రీరాములు శాసనసభ్యుడిగా కొనసాగిన కాలంలో, కే. శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీ న్యూస్ కవరేజ్ సంపాదకులుగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ కాలంలో అసెంబ్లీ సమావేశాలు జరిగిన తీరు, సభా వేదికగా నాయకుల మధ్య సాగిన ఆసక్తికర చర్చలు, చోటుచేసుకున్న చతురోక్తులు, హుందాతనంతో కూడిన రాజకీయ వాతావరణాన్ని ఇరువురు కొద్దిసేపు ఆప్యాయంగా నెమరువేసుకున్నారు.

అనంతరం వన్నాల శ్రీరాములు మాట్లాడుతూ అనుభవజ్ఞులైన కే. శ్రీనివాస్ రెడ్డి వరుసగా రెండోసారి తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం పాత్రికేయ రంగానికి ఎంతో శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు. గతంలోనూ జర్నలిస్టుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన ఆయన, రాబోయే రోజుల్లోనూ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి, వారి హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆన్‌లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర



కోశాధికారి, 'ధీంబాయ్ టీవీ' సీఈవో వేముల సదానందం నేత పాల్గొని కే. శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ మంత్రి మేచినేని కిషన్ రావుకు పరామర్శ.

యోగక్షేమాలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు.

సమకాలీన రాజకీయ పరిణామాలపై నేతల ఆవేదన!

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సికింద్రాబాద్ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మేచినేని కిషన్ రావు (86) ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడ్డారు. ఈ ప్రమాదంలో ఆయన ఎడమ చేతికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ విషయం తెలిసిన వెంటనే వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు మంగళవారం హైదరాబాద్‌లోని కిషన్ రావు నివాసానికి వెళ్లి ఆయన్ను ఆత్మీయంగా పరామర్శించారు. ఆయనతో పాటు తెలంగాణ ఆన్‌లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, 'ధీంబాయ్ టీవీ' సీఈవో వేముల సదానందం నేత కూడా మేచినేని కిషన్ రావును కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వైద్యులు అందిస్తున్న చికిత్స, ఆరోగ్యం కుదుటపడుతున్న తీరు గురించి వన్నాల శ్రీరాములు అడిగి తెలుసుకుంటూ, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా నేతల మధ్య పూర్వ వరంగల్ జిల్లా రాజకీయాలతో పాటు తాజా రాజకీయ పరిణామాలపై ఆసక్తికర చర్చ సాగింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) క్షేత్రస్థాయి బలోపేతం, పార్టీ ప్రస్తుత పరిస్థితి గురించి మేచినేని కిషన్ రావు ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమకాలీన రాజకీయాలపై వారు సుదీర్ఘంగా విశ్లేషించారు. తాము క్రియాశీలకంగా పనిచేసిన రోజుల్లో ఉన్న రాజకీయ విలువలు, సిద్ధాంతాలు, పరస్పర గౌరవ భావాలకు... ప్రస్తుత రాజకీయాల్లో చోటుచేసుకుంటున్న మార్పులకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గుర్తుచేసుకుంటూ ఇరువురు నేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పదవుల కంటే విలువలకే ప్రాధాన్యమిచ్చే ఆనాటి రాజకీయ సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అభిప్రాయపడ్డారు.



# పేదల సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యం గా ప్రభుత్వం కృషి...






రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు

కైసర్ నగర్‌లో 4 ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ పరిధిలోని కైసర్ నగర్‌లో 480 ఫ్లాట్లతో నిర్మించనున్న 4 ఇందిరమ్మ టవర్స్‌కు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని మంత్రులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చేలా కైసర్ నగర్‌లో 480 కుటుంబాలకు గృహాలు అందుబాటులోకి రానుండటం సంతోషకరమన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని కోరారు. అనంతరం మంత్రులతో కలిసి ఇళ్ల లబ్ధిదారులకు ఇంటి పత్రాలను



పంపిణీ చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం వేయాలి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ 125 - గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం సమీపంలో తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సముదాయాల శంకుస్థాపన కార్యక్రమానికి రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు, స్థానిక శాసన సభ్యులు, బిఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఇందిరమ్మ ఇళ్ల సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పేరిట తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఈ ఇళ్ల సముదాయాలలోని లబ్ధిదారులకు ఇండ్లను కట్టించి ఇవ్వడమే కాదు, మౌలిక వసతులను కల్పించడంతో పాటు ప్రార్థన మందిరాలకు, వైకుంఠ ధామాల కోసం స్థలాలను కేటాయించి అభివృద్ధిపరిచేలా హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్, స్థానిక మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి పరచాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎండీ గౌతం , జిల్లా కలెక్టర్ మనో చౌదరి కార్పొరేషన్ చైర్మన్లు అజయ్, ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఆర్ టి ఏ మెంబెర్ జైపాల్ రెడ్డి, జిల్లా మార్కెట్ యార్డ్ చైర్మన్ నరసింహులు యాదవ్,దూలపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి శివ కుమార్ గౌడ్,రంగారెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలీల్ ఖాన్, గణేష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాధాకృష్ణ, పద్మ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, పేట్ బషీరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, బౌరంపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్కల విజయ్ గౌడ్, బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, నర్సారెడ్డి వీరారెడ్డి,నర్సారెడ్డి బాల్ రెడ్డి మరియు చరణ్ కౌశిక్, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోలన్ హనుమంత్ రెడ్డి, కూన శ్రీనివాస్ గౌడ్ గారు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మందమర్రిలో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం.

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో మంగళవారం ఆన్యువల్ ప్లాన్ కమిటీ, టార్గెట్ కమిటీ అధికారులు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జీ.ఎం.లు దేవేందర్, నరసింహారావు, డి.జి.యం, గాబ్రియేల్ రాజు, గని మేనేజర్ ప్రసాద్‌లు కమిటీ సభ్యులుగా ఉండగా మరో ఏడుగురు అసోసియేటెడ్ అధికారులతో ఏర్పడిన కమిటీ 2026-27, 2027-28 లక్ష్యాల సాధనపై సమగ్ర చర్చ నిర్వహించారు. ముందుగా కార్పొరేట్ కార్యాలయం నుండి వచ్చిన బృందానికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మందమర్రి ఏరియా ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. జిఎం రాధాకృష్ణ అధ్వర్యంలో జరిగిన సమావేశంలో బొగ్గు ఉత్పత్తి, అభివృద్ధి, రాబోయే ఆర్థిక సంవత్సరాల లక్ష్యాలు, 2026-27 ఆర్థిక సంవత్సరంలో సాధించిన నెలవారీ బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగింపు పురోగతిని, వచ్చే నెలల్లో సాధించాల్సిన అంచనా లక్ష్యాలను కమిటీ సమగ్రంగా పరిశీలించింది. 2027-28 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రతిపాదించిన ఉత్పత్తి లక్ష్యాలు, వాటికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలను అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులలో బొగ్గు ఉత్పత్తి, ఓ.బి తొలగింపు లక్ష్యాలతో పాటు భూగర్భ గనులలో గనుల అభివృద్ధి, డిప్లరింగ్ పనుల ప్రస్తుత పురోగతిపై సమీక్షించారు. సంస్థలోని ఉద్యోగులు, కార్మికుల వివరాలు, వారు సాధిస్తున్న ఉత్పాదకత మరియు గనుల్లో ఉపయోగిస్తున్న భారీ యంత్రాల పనితీరు, వాటి గరిష్ట సామర్థ్య వినియోగంపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. గనుల విస్తరణకు అత్యంత కీలకమైన భూసేకరణ ప్రక్రియ, పునరావాస చర్యలు, పర్యావరణ క్లియరెన్స్ మరియు అటవీ శాఖ అనుమతుల ప్రస్తుత స్థితిగతులను సమీక్షించారు. లక్ష్య సాధనలో ఎదురవుతున్న ఆటంకాలు, సాంకేతిక మరియు క్షేత్రస్థాయి సమస్యలను విశ్లేషించి, వాటికి కావలసిన వనరులు, కార్పొరేట్ మద్దతును అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో మందమర్రి ఏరియాలోని వివిధ గనుల ఏజెంట్లు, ప్రాజెక్టు అధికారులు, గనుల మేనేజర్లు మరియు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యోగా సెంటర్ లో ఆర్ఎస్ఎస్ ప్రతిజ్ఞ పాల్గొన్న జిల్లా విభాగ్ ప్రచారక్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:**

కామారెడ్డి పట్టణంలోని రామాలయంలో శ్రీ హనుమాన్ యోగా కేంద్రంలో మంగళవారం నాడు ఉదయం ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ శివకుమార్ యోగ సభ్యులచే ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ చేసే సేవలు దేశానికి ఆదర్శమని ప్రతి ఒక్కరూ బాధ్యతగా హిందూ ధర్మాన్ని పాటించాలని భారతదేశాన్ని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సర్వ మతాల సమ్మేళనమే ఈ భారత దేశమని భారతదేశ ఔన్నత్యాన్ని మరి ఒకసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యోగా కేంద్రం యోగ గురువు గరిపల్లి అంజయ్య, ఎల్లంకి సుదర్శన్, సరస్వతీ శిశు మందిర్ కార్యదర్శి పబ్బ శ్రీనివాస్, నక్క సిద్ధిరాములు,ఎం.రాజేందర్, గోపాల్ లోయ, పార్శి ఈశ్వర్, పార్శి సతీష్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.





## కామారెడ్డిలో నకిలీ డెత్ సర్టిఫికెట్ వ్యవహారం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డిలో నకిలీ డెత్ సర్టిఫికెట్ వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. బతికున్న మహిళ చనిపోయినట్లు నకిలీ ధ్రువపత్రం సృష్టించి ఇంటి రిజిస్ట్రేషన్? చేసినట్లుగా బాధితులు ఆరోపిస్తున్నారు.కామారెడ్డి పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో ఈ వివాదం చోటుచేసుకుంది. హసీనా బేగం పేరుపై ఉన్న 100 గజాల ఇంటిని సయ్యద్ అలీ పేరుపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని ఆమె కుటుంబ సభ్యులు ఆరోపించారు. బతికున్న హసీనా బేగం చనిపోయినట్లుగా నకిలీ డెత్ సర్టిఫికెట్ సృష్టించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేశారని వారు తెలిపారు. అంజలి డాక్యుమెంటేషన్?కు చెందిన స్వామి వద్ద ఈ నకిలీ డాక్యుమెంట్లు తయారు చేయించారని బాధితులు పేర్కొన్నారు.ఈ వ్యవహారంలో సబ్ రిజిస్ట్రార్?పై కూడా బాధిత కుటుంబ సభ్యులు తీవ్ర ఆరోపణలు చేశారు. డబ్బులు తీసుకుని అక్రమ రిజిస్ట్రేషన్?కు సహకరించారని ఆరోపిస్తూ కార్యాలయంలోనే అధికారులను నిలదీశారు. తమకు న్యాయం చేయాలని, నకిలీ డెత్ సర్టిఫికెట్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం జరగకపోతే ఆత్మహత్య చేసుకుంటామని బాధిత కుటుంబ సభ్యులు హెచ్చరించారు.



## మాదిగ హక్కుల దండోరా కామారెడ్డి జిల్లా కన్వీనర్ గా సుంకరి శ్రీనివాస్ నియామకం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మాదిగ హక్కుల దండోరా కామారెడ్డి జిల్లా కన్వీనర్ గా సుంకరి శ్రీనివాస్ నియమించడం జరిగిందని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ .అండ్. బి గెస్ట్ హౌస్లో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేగుంట సునీల్ మాట్లాడుతూ చట్టసభలో మాదిగ జనాభా ధమాస ప్రకారం మాదిగలకు రావలసిన న్యాయమైన వాటా దక్కడం లేదని గత పార్లమెంట్లో మరియు రాజ్యసభ స్థానాలలో మాదిగలకు అవకాశం రాలేదని అందుకుగాను మాదిగల ప్రాతినిత్యాన్న పెంచడానికి త్వరలో భర్తీకానున్న గవర్నర్ కోట ఎమ్మెల్సీ స్థానంలో పెద్దోళ్ల డాక్టర్ అయినా డాక్టర్ పెరుమానుల రామకృష్ణ గారికి అవకాశం ఇచ్చి పెద్దల సభలకు పంపాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. కామారెడ్డి జిల్లా కన్వీనర్ గా సుంకరి శ్రీనివాస్ ను నియమించడం జరిగిందని, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సుంకపాక చంద్రం ,మహిళా విభాగం జిల్లా అధ్యక్షులుగా దొమ్మటి లలిత, జిల్లా ఉపాధ్యక్షులుగా మెట్టు సావిత్రి నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ సమన్వయకర్త అందేల భవానిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకపాక చంద్రం, ఉమ్మడి జిల్లా మహిళా ఇన్చార్జి ఆదరి సరిత, నాయకులు సాయిలు, కొండి రవి, సావిత్రి, శ్రీనివాస్,మార్క్, శేఖర్ పాల్గొన్నారు.



# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

### మాతా-శిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లాలో ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. మాతా-శిశు ఆరోగ్య పరిరక్షణ, వ్యాధుల నివారణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు.మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్లో నిర్వహించిన వైద్య ఆరోగ్య శాఖ సమీక్షా సమావేశంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు 2026 వరకు శాఖ సాధించిన ప్రగతిని జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో అసంక్రమిత వ్యాధుల గుర్తింపు పరీక్షల్లో 88 శాతం ప్రగతితో రాష్ట్రంలో రెండో స్థానం సాధించడం అభినందనీయమన్నారు. రక్తపోటు నియంత్రణలో 54 శాతం, మధుమేహ నియంత్రణలో 58 శాతం ప్రగతి నమోదైనట్లు తెలిపారు. ఈ-సంజీవని ద్వారా ఆగస్టు నెలలో 36,916 టెలి వైద్య సంప్రదింపులు నిర్వహించి రాష్ట్రంలో మూడో స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు.జిల్లాలో సి-సెక్షన్ ప్రసవాల శాతం 67.5 శాతంగా ఉండటంపై కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 52.7 శాతం, ప్రైవేటు ఆసుపత్రుల్లో 87 శాతం సి-సెక్షన్లు జరుగుతున్నందున అనవసర శస్త్రచికిత్సలను నివారించేందుకు ప్రైవేటు ఆసుపత్రుల్లో తప్పనిసరిగా సి-సెక్షన్ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. కామారెడ్డి ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ప్రాథమిక సి-సెక్షన్ కేసుల్లో ప్రతి కేసుకు పార్టోగ్రామ్ను సమర్థవంతంగా అమలు చేసి, అవసరమైన సందర్భాల్లో రెండో వైద్య అభిప్రాయం తీసుకోవాలని సూచించారు .గర్భిణుల్లో రక్తహీనత నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, జిల్లాలో గుర్తించిన 4,213 మంది అధిక ప్రమాద గర్భిణులపై నిరంతర పర్యవేక్షణ, అనుసరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెద్దకొడప్గల్, బాన్సువాడ, కామారెడ్డి ప్రాంతాల్లో వెనుకబడిన ఆరోగ్య సూచికల మెరుగుదలకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.బాలికల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఉద్దేశించిన హెచ్పీవీ టీకా కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇంకా టీకా పొందని 5,451 మంది బాలికలకు పాఠశాలల వారీగా కార్యాచరణ రూపొందించి టీకాలు అందించాలని సూచించారు.డెంగ్యూ, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధుల నియంత్రణకు పంచాయతీరాజ్, పురపాలక శాఖలతో సమన్వయం చేసుకుని విస్తృతంగా పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు .ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మరింత నమ్మకం కలిగేలా వైద్యులు, వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు.వైద్య సేవలకు సంబంధించి ఏవైనా అవసరాలు, సమస్యలు లేదా అదనపు సమాచారం కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ)ను సంప్రదించాలని అధికారులు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకట్, కామారెడ్డి ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, బాన్సువాడ సూపరింటెండెంట్ శ్రీనివాస్, బీడబ్ల్యూఓ వెంకటేశ్వర్లు, వైద్యులు, అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





# కామారెడ్డిలో తాగునీటి సరఫరా పునరుద్ధరణకు ఆదేశాలు

### మున్సిపల్ చైర్ పర్సన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని జోన్-1 లోని 9 వార్డుల్లో తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ స్పందించారు. గడి వాటర్ ట్యాంక్ మోటార్ల మరమ్మతుల్లో అలసత్వం వహించిన అధికారులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి పట్టణంలోని జోన్-1 లోని 25, 26, 27, 28, 30, 44, 45, 46, 47 వార్డుల్లో గత కొన్ని రోజులుగా గడి వాటర్ ట్యాంక్ మోటార్లు పాడైపోవడం వల్ల తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తాగునీరు ప్రజల ప్రాథమిక అవసరమని, మోటార్లు కాలిపోయిన విషయాన్ని అధికారులు వెంటనే పట్టించుకోకపోవడం, మరమ్మతుల్లో అలసత్వం వహించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ అన్నారు. ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్ అధికారులు వెంటనే క్షేత్రస్థాయికి వెళ్లి సమస్య తీవ్రతను పరిశీలించి, తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం , వెంటనే రంగంలోకి దిగి, పాడైన సంపు మోటార్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. మరమ్మతులు పూర్తయ్యే వరకు ప్రభావిత వార్డుల్లో ప్రజలు నీటి కోసం ఇబ్బంది పడకుండా ప్రత్యామ్నాయంగా నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని సూచించారు.పదే పదే సంపు మోటార్లు కాలిపోకుండా, బయట బిగించే ఇండక్షన్ మోటార్లు ఏర్పాటు చేయడం లేదా స్టాండ్బై మోటార్లను నిరంతరం సిద్ధంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు చైర్ పర్సన్ స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే పనులు పూర్తి చేసి, రాబోయే 24 గంటల్లో మంచినీటి సరఫరాను యథావిధిగా పునరుద్ధరిస్తామని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ బబ్లు, పిట్ల వేణు, గేరిగంటి లక్ష్మినారాయణ, లక్ష్మణ్, నర్సింలు, అరవింద్, మధు, మున్సిపల్ హన్మాంతారావు, వేణు ప్రసాద్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికుల వేతనాల చెల్లింపులో ప్రతి నెల లక్షల రూపాయల స్కాం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ పరిధిలో పని చేసే పారిశుధ్య కార్మికులకు చెల్లించే వేతనాలు అవకతవకలపై బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ లు బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మోటూరీ శ్రీకాంత్ మాట్లాడుతూ పట్టణములో నూతన పాలక వర్గం ఏర్పాటు అయిన నాటి నుండి అభివృద్ధి మాట తరువాత కనీసం వార్డుల్లో పారిశుధ్య సమస్య తీర్చాలని గత 8నెలలుగా అన్ని పార్టీల కౌన్సిలర్ లు సర్వ సభ్య సమావేశాలలో విన్నవించుకున్న ఎలాంటి పురోగతి లేదని గత వారం ఉదయం హాజరు సమయంలో బీజేపీ కౌన్సిలర్ల బృందం ఉదయం వెళ్లగా అక్కడ పని చేసే సిబ్బందికి, హాజరు పట్టికలో వేసిన హాజరుకి సంబంధం లేదని , జీతాల చెల్లింపులో కూడా అవకతవకలు జరుగుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా పారిశుధ్య కార్మికుల వేతనాలు చెల్లించే 35 గ్రూపులకు చెల్లించిన వేతనాల విషయంలో అనుమానంతో నేడు ఉదయం కార్మికులను వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగిందని. మున్సిపల్ నుండి గ్రూపులకు చెల్లించిన వేతనానికి కార్మికులకు చెల్లించిన వేతనానికి చాలా తేడా ఉన్నదని అన్నారు. వేతనాలు చెల్లించే గ్రూపులో లేని వారికి చెక్ పవర్ ఉండటం, చెక్ పవర్ ఉన్న వారు చేతి వాటం చూపడం, వేతనాలు చెల్లించేటప్పుడు కోతలు విధించడం అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు. పూర్తి స్థాయి శానిటేషన్ ఇన్స్పెక్టర్ లేకపోవడం వల్ల ఇంచార్జీల కారణంగా డబ్బులు అవకతవకలు జరుగుతున్నాయని, వాటర్ వర్క్స్ విభాగం, ఎలక్ట్రిసిటీ ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది విత్తనాల విషయంలో కూడా అనేక అనుమానాలు ఉన్నాయని అన్నింటి విషయంలో విచారణ చేపట్టాలని కలెక్టర్, ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేస్తామని అన్నారు. నిజాలు నిగ్గు తేలాల్సిన అవసరం ఉందని ప్రతి నెల లక్షల రూపాయలు దారి మళ్లుతున్నాయని, ప్రజా ధనం దుర్వినియోగం అయితే బీజేపీ చూస్తూ ఊరుకోదని అన్నారు.



# ఐసీడీఎస్ అధికారుల తీరుపై సర్పంచ్ ఆగ్రహం

### భార్యను మానసికంగా వేధిస్తున్నారంటూ ఆవేదన.. సర్వసభ్య సమావేశంలో కింద కూర్చొని నిరసన

### తోటి సర్పంచ్కు మద్దతుగా సమావేశాన్ని బహిష్కరించిన పలువురు సర్పంచులు

**నీలగిరి వార్త:**

తన భార్యను ఐసీడీఎస్ పీడీ, సీడీపీఓ, సూపర్వైజర్లు తనిఖీల పేరుతో మానసికంగా వేధిస్తున్నారని ఆరోపిస్తూ మాదారం సర్పంచ్ కుషనపల్లి లక్ష్మణ్ సర్వసభ్య సమావేశంలో కింద కూర్చొని నిరసన తెలిపిన ఘటన తాండూర్ మండలంలోకి వచ్చి కింద కూర్చొని నిరసన తెలిపారు. ప్రత్యేక అధికారి ఆయనతో మాట్లాడి, ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, కింద కూర్చొని నిరసన తెలపవద్దని సూచించినప్పటికీ సర్పంచ్ తన నిరసన కొనసాగించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మాదారం గ్రామ పంచాయతీ పరిధిలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న తన భార్యను ఐసీడీఎస్ సిబ్బంది ఎలాంటి కారణాలు లేకుండా తనిఖీల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నా రని ఆరోపించారు. తాను సర్పంచ్గా ఎన్నికైన అనంతరం పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షించడంతో పాటు, గ్రామసభలో అంగన్వాడీ సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించినట్లు తెలిపారు.అయితే కొంతమంది అంగన్వాడీ సిబ్బంది తన సూచనలను పట్టించుకోకు ండా తనపై తప్పుడు సమాచారాన్ని గుర్తుతెలియని వ్యక్తుల ద్వారా అధికారులకు పంపుతున్నారని ఆరోపిం చారు. ఇటీవల తనకు ం భయభ్రాంతులకు గురిచేసే విధంగా వ్యవహరించారని సర్పంచ్ ఆరోపించారు.ప్రజల ఓట్లతో ఎన్నికైన సర్పంచ్గా, దళితుడిననే కారణంతో నన్ను, నా భార్యను మానసికంగా వేధించడం బాధాకరం. తప్పుడు సమాచారాన్ని అందించిన వ్యక్తిని గుర్తించి, అందరి సమక్షంలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి మాకు న్యాయం చేయాలి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.న్యాయం జరిగే వరకు ఇకపై ఎలాంటి సమావేశాలకు హాజరు కాబోనని స్పష్టం చ్త భాడీఎస్ సిబ్బంది వ్యవహారశైలిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి సర్పంచ్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. సర్పంచ్కు మద్దతుగా పలువురు సర్పంచులు సమావేశాన్ని బహిష్కరించి బయటకు వెళ్లారు.ఈ ఘటనతో తాండూర్ మండల సర్వసభ్య సమావేశం వేదికగా సర్పంచ్ వర్సెస్ ఐసీడీఎస్ అధికారుల వివాదం చర్చనీయాంశంగా మారింది.

## సినీ పరిశ్రమలో కాలం ఎవరిని ఎప్పుడు ఎక్కడ నిలబెడుతుందో చెప్పడం కష్టం.

ఒకప్పుడు చిన్న పాత్రల్లో కనిపించిన నటులే తర్వాత స్టార్ హీరోలుగా ఎదుగుతుంటారు. అలాగే స్టార్ హీరోలుగా ఉన్నవారు కాలక్రమంలో విభిన్నమైన పాత్రలు చేస్తూ తమ కెరీర్‌ను కొనసాగిస్తుంటారు. ఇప్పుడు టాలీవుడ్‌లో వినిపిస్తున్న ఓ ఆసక్తికరమైన కాంబినేషన్ కూడా ఇదే విషయాన్ని గుర్తు చేస్తోంది. మాస్ మహారాజా రవితేజ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాలో సీనియర్ నటుడు జేడీ చక్రవర్తి కీలక పాత్రలో కనిపించనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే.. దాదాపు 26 ఏళ్ల తర్వాత రవితేజ, జేడీ చక్రవర్తి ఒకే సినిమాలో మరోసారి కలిసి కనిపించబోతున్నారు. అయితే ఈసారి మాత్రం అప్పటి పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. రవితేజ ఇప్పుడు టాలీవుడ్‌లో మాస్ మహారాజాగా ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకోగా.. జేడీ చక్రవర్తి కీలక పాత్రలు, ప్రతినాయక పాత్రలతో ప్రేక్షకులను మెప్పించేందుకు ప్రయత్నిస్తున్నారు.



## 'ది ఇండియా స్టోరీ'( జియో హాట్ స్టార్) మూవీ రివ్యూ!

కాజల్ అగర్వాల్ ప్రధానమైన పాత్రధారిగా రూపొందిన సినిమానే 'ది ఇండియా స్టోరీ'. కోర్టు లీగల్ డ్రామా నేపథ్యంలో రూపొందిన సినిమా ఇది. శ్రేయాస్ తల్పాడే కీలకమైన పాత్రను పోషించిన ఈ సినిమా, జులై 24వ తేదీన థియేటర్లకు వచ్చింది. చేతన్ డీకే దర్శకత్వం వహించిన ఈ సినిమా, సెప్టెంబర్ 18వ తేదీ నుంచి 'జియో హాట్ స్టార్'లో స్ట్రీమింగ్ అవుతోంది. సెప్టెంబర్ 30వ తేదీ నుంచి తెలుగులోను అందుబాటులోకి వచ్చింది. యోగేశ్ పాటిల్ (శ్రేయాస్ తల్పాడే) ఒక ఆర్మీ ఆఫీసర్. అతని ఏడేళ్ల కూతురు పేరే 'పరి' ( త్రిష శ్రద్ధా). హ్యాపీగా జీవితం సాగిపోతుందని అతను అనుకుంటున్న సమయంలో, 'పరి' క్యాన్సర్ బారిన పడుతుంది. ఈ విషయం తెలియగానే అతను తన కూతురును బ్రతికించుకోవాలనే తాపత్రయంతో జాబ్ ను కూడా వదిలేసి వస్తాడు. తమ పూర్వీకులలో ఎవరికీ క్యాన్సర్ లేదని అతను డాక్టర్లతో చెబుతాడు. ఆహార పదార్థాలలో మోతాదుకు మించిన క్రిమి సంహారక మందులు వాడటం వలన, ఆ పాపకి క్యాన్సర్ వచ్చిందని డాక్టర్లు చెబుతారు. అప్పటి వరకూ యోగేశ్ సంపాదించిందంతా ధారపోసినా తన కూతురును బ్రతికించుకోలేక పోతాడు. తన మాదిరిగా ఇంకెవరూ బాధపడకూడదనే ఉద్దేశంతో, అతను ఒక నిర్ణయానికి వస్తాడు. క్రిమి సంహారక మందులు తయారు చేస్తున్న సంస్థలు .. వాటిని పంటల కోసం ఉపయోగిస్తున్న రైతులపై కేస్ పెట్టడం కోసం పోలీస్ స్టేషన్ కి వెళతాడు. తన కూతురు చనిపోలేదనీ .. అది హత్యతో సమానమని ఫిర్యాదు చేయడానికి ప్రయత్నిస్తాడు. అయినా అతని గోడును ఎవరూ పట్టించుకోరు. కోర్టులో కూడా అతనికి ఇదే పరిస్థితి ఎదురవుతుంది.




సమాజంలో అతను ఒక నిస్సహాయుడైన తండ్రిగా నిలబడిపోతాడు. తన ఆవేదనను అర్థం చేసుకునేవారు కరువయ్యారని అనుకుంటాడు. అలాంటి పరిస్థితులలో అడ్వకేట్ 'అర్చన' అతనికి అండగా నిలుస్తుంది. ఆ కేస్ ను ముందుకు తీసుకెళ్లడానికి ఆమె సిద్ధమవుతుంది. ఈ క్రమంలో ఎలాంటి భయంకరమైన నిజాలు ఆమె అనుభవంలోకి వస్తాయి? వాటిని ఆమె ఎలా కోర్టు దృష్టికి తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తుంది? అందుకోసం ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంటుంది? అనేది కథ.

## పుస్తక రూపంలో రమాప్రభ జీవిత కథ.. 'ఇదేనండి నా కథ' ఆవిష్కరణ

సీనియర్ నటి రమాప్రభ జీవిత కథ పుస్తక రూపంలో విడుదల

'రమాప్రభ.. ఇదేనండి నా కథ'



**పేరుతో పుస్తకం ఆవిష్కరణ**

ఆమె 81వ పుట్టినరోజు సందర్భంగా మదనపల్లెలో కార్యక్ర 'రమాప్రభ.. ఇదేనండి నా కథ' పేరుతో వెలువడిన ఈ పుస్తకాన్ని ఆమె 81వ పుట్టినరోజు సందర్భంగా ఆపిలు జింకల మోహనవల్లి, ఏడాది పాటు ఆమెను ఒప్పించి ఈ పుస్తకాన్ని ంటారని, కానీ తన కథను మరొకరు రాయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా రమాప్రభ అన్నారు. రమాప్రభ పుట్టినరోజున ఈ పుస్తకాన్ని విడుదల చేయడం ఆనందంగా ఉందని రచయిత్రి మోహనవల్లి తెలిపారు.

## ప్యారిస్‌లో చీరకట్టుతో జాన్వీ..

అందరి చూపు ఆ జ్యూయలరీ బ్లౌజ్‌పైనే!

ప్యారిస్‌లో జరిగిన గాలా ఈవెంట్‌లో ప్రత్యేక చీరకట్టులో జాన్వీ

'నేసిన గాలి'గా పేరుపొందిన బెంగాల్ మస్లిన్ చీర ధరించిన నటి

బాలీవుడ్ యువ నటి జాన్వీ కపూర్ మరోసారి తన ఫ్యాషన్ సెన్స్‌తో అందరినీ అబ్బురపరిచారు. ప్యారిస్‌లో జరిగిన ఓ గాలా ఈవెంట్‌లో ఆమె ధరించిన ప్రత్యేకమైన చీరకట్టు ఇప్పుడు అంతర్జాతీయ ఫ్యాషన్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. భారతీయ హస్తకళకు ఆధునిక సొబగులు అద్దిన ఈ లుక్‌తో జాన్వీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమానికి జాన్వీ న్యూఢిల్లీకి చెందిన 'పంకజ్ ఎస్. హెరిటేజ్' లేబుల్ డిజైన్ చేసిన చీరను ఎంచుకున్నారు. సహజమైన ఐవరీ రంగులో ఉన్న ఈ చీరను చారిత్రక ప్రాధాన్యమున్న 460-కౌంట్ బెంగాల్ మస్లిన్ ఫ్యాబ్రిక్‌తో తయారు చేశారు. మొఘలుల కాలంలో ఢాకా ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన ఈ వస్త్రాన్ని 'బాఫ్త్ హవా' (నేసిన గాలి) అని పిలిచేవారు. అంతటి సున్నితమైన చీరపై తెల్లటి చికంకారీ ఎంబ్రాయిడరీ అదనపు అందాన్ని తెచ్చిపెట్టింది. అయితే, ఈ చీరకట్టులో అసలైన హైలైట్ ఆమె ధరించిన బ్లౌజ్. ఈ బ్లౌజ్ స్లీవ్స్‌ను పోల్కీలు, గార్నెట్‌లు, పచ్చలతో దట్టంగా పొదిగారు. ఈ స్లీవ్స్ భుజాలపై నుంచి జాలువారుతున్న ఆభరణాల్లా కనిపించడంతో జాన్వీ మెడలో ఎలాంటి నెక్లెస్ ధరించకుండానే సంపూర్ణమైన లుక్‌ను సాధించారు. దీనికి తగ్గట్టుగా కోల్‌కతాకు చెందిన 'విర్రాయా జ్యూయలరీ' చెవిపోగులు, కఫ్‌లతో పాటు స్లీవ్స్‌కు మ్యాచింగ్ అయ్యేలా పచ్చలు పొదిగిన ఉంగరాన్ని ధరించారు.

మేకప్ ఆర్టిస్ట్ నోరా కౌర్కిస్ అందించిన సాఫ్ట్ గ్లామ్ మేకప్, స్లీక్ బన్ హెయిర్‌స్టైల్ ఈ లుక్‌ను మరింత ఉన్నతంగా నిలబెట్టాయి. మొత్తం మీద, జాన్వీ కపూర్ లుక్ భారతీయ వారసత్వ హస్తకళకు, ఆధునిక ఫ్యాషన్‌కు మధ్య అద్భుతమైన వారధిలా నిలిచిందని ఫ్యాషన్ విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు.



## ఏకంగా 15 నిమిషాలు ఊపిరి బిగబట్టిన బాలీవుడ్ నటుడు..

అనుకరిస్తే ప్రాణాలకే ముప్పు అంటున్న నిపుణులు

ముంబై ఈవెంట్‌లో 15 నిమిషాలు ఊపిరి బిగబట్టిన విద్యుత్ జమ్వాల్

హాలీవుడ్ చిత్రం 'స్ట్రీట్ ఫైటర్' ప్రమోషన్‌లో భాగంగా ఈ ప్రదర్శన

ఇది పతంజలి యోగ సూత్రాల్లోని ఒక టెక్నిక్ అని చెప్పిన నటుడు

సాధారణ ప్రజలు దీన్ని అనుకరించడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరిక

శిక్షణ లేకుండా ప్రయత్నిస్తే ప్రాణాలకే ముప్పు తప్పదని నిపుణుల స్పష్టీకరణ

ప్రముఖ బాలీవుడ్ నటుడు, మార్షల్ ఆర్ట్స్ నిపుణుడు విద్యుత్ జమ్వాల్ ఓ అరుదైన, ప్రమాదకరమైన విన్యాసాన్ని ప్రదర్శించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ముంబైలో జరిగిన 'స్ట్రీట్ ఫైటర్' అనే తన హాలీవుడ్ చిత్రం ప్రమోషనల్ ఈవెంట్‌లో ఆయన సుమారు 15 నిమిషాల పాటు శ్వాసను బంధించి ధ్యాన ముద్రలో నిశ్చలంగా ఉన్నారు. తాను ఈ చిత్రంలో యోగా గురువు 'ధల్సిమ్' పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో ఆ పాత్రకు సంబంధించిన నైపుణ్యాన్ని చూపించేందుకే ఈ ప్రదర్శన ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యుత్ జమ్వాల్ మాట్లాడుతూ.. ఇది పతంజలి యోగ సూత్రాల నుంచి తాను నేర్చుకున్న ఒక పురాతన టెక్నిక్ అని తెలిపారు. శ్వాసను బిగబట్టినంత సేపు కళ్లు తెరిచే ఉంచగా, సమయం గడిచేకొద్దీ ఆయన కళ్ల నుంచి నీళ్లు రావడం కనిపించింది. జీవితంలో లక్ష్యాల కోసం నిరంతరం పరుగులు పెట్టకుండా, కాసేపు ఆగి నిదానించడం కూడా ముఖ్యమని ఆయన అన్నారు. ఈ యోగ పద్ధతిని తాను యువతకు కూడా నేర్పిస్తున్నట్లు విద్యుత్ పేర్కొన్నారు.



## తెలుగు సినిమా ఒక్కటే.. తెలంగాణ, ఆంధ్ర అని విడగొట్టొద్దు: నరేశ్

సినిమాలపై ప్రాంతీయ ముద్ర వేయడం ఫ్యాషన్‌గా మారిందని నరేశ్ విమర్శ

'గరివిడి లక్ష్మి' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో కీలక వ్యాఖ్యలు

మంచి కంటెంట్ ఉన్న సినిమాలను ఆదరించాలని ప్రేక్షకులకు పిలుపు



తెలుగు చిత్ర పరిశ్రమలో సినిమాలను ప్రాంతాల వారీగా విభజించడం సరికాదని, ఉన్నది ఒకే ఒక్క తెలుగు సినిమా అని సీనియర్ నటుడు నరేశ్ అన్నారు. ఇటీవల తెలంగాణ సినిమా, రాయలసీమ సినిమా, ఉత్తరాంధ్ర సినిమా అంటూ ముద్రలు వేయడం ఒక ఫ్యాషన్‌గా మారిపోయిందని ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ.. "పాటలకు, సంగీతానికి ఎలాగైతే సరిహద్దులు ఉండవో, సినిమాకు కూడా ఎలాంటి ప్రాంతీయ భేదాలు ఉండవు. ప్రేక్షకులు కొరియన్, మలయాళం, తమిళ సినిమాలను భాషతో సంబంధం లేకుండా ఆదరిస్తున్నప్పుడు, మన సినిమాలను మనం ఎందుకు ప్రాంతాల వారీగా విడదీస్తున్నాం?" అని ప్రశ్నించారు. తమిళంలో వచ్చిన 'మణ్ వాసనై' (మట్టి వాసన) సినిమాను ఉదాహరిస్తూ... మట్టి వాసనకు ప్రాంతంతో సంబంధం లేదని, అది అందరినీ కలుపుతుందని అన్నారు. 'గరివిడి లక్ష్మి' కథ కూడా ప్రతి తెలుగు ప్రేక్షకుడిని కదిలిస్తుందని తెలిపారు.

## 'అందుకే మా రిలేషన్‌షిప్‌ను సీక్రెట్‌గా ఉంచాం''..

ఆసక్తికర విషయాలను పంచుకున్న విజయ్-రష్మిక

రణబాలి ప్రమోషన్స్‌లో భాగంగా ఆసక్తికర విషయాలు వెల్లడించిన విజయ్-రష్మిక జంట

మొదట కోస్టార్స్‌గా.. ఆపై స్నేహంగా.. అది కాస్తా ప్రేమగా మారిందని వెల్లడి

తమ బంధం గురించి బయటి ప్రపంచానికి చెప్పాలని అనిపించలేదన్న విజయ్‌తమ ప్రేమ మరొకరి వినోదం కోసమో, గాసిప్ కోసమో కాదని రష్మిక వ్యాఖ్యజీవితంలో ప్రత్యేకమైన క్షణాలను తమతోనే ఉంచుకోవాలనుకున్నామని వివరణసెలబ్రిటీల ప్రేమకథల్లో ఏదో ఒక దశలో 'ఎప్పుడు ప్రేమలో పడ్డారు?', 'ఎవరు ముందుగా ప్రపోజ్ చేశారు?' అనే ప్రశ్నలు వస్తూనే ఉంటాయి. రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ విషయంలో మాత్రం ఈ ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పడం కాస్త కష్టమే. ఎందుకంటే.. తమ బంధానికి వాళ్లు ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన తేదీ పెట్టుకోలేదు. ప్రేమను ప్రకటించుకోలేదు. ప్రపోజ్ కూడా చేసుకోలేదు. అయినా ఒకరితో ఒకరు ఉంటూ.. తమ బంధం ఎప్పుడు ప్రేమగా మారిందో తెలియకుండానే పెళ్లి వరకు వచ్చేశారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.